హరీశ్‌రావు ఆశీర్వాదం తీసుకున్న నర్సింగరావు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో మాజీ గౌరవ అధ్యక్షులు కళ్యాణ్ కార్ నర్సింగరావు జన్మదిన సందర్భంగా బుధవారం మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చెందిన పలువురు పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి హైదరాబాద్‌లో హరీశ్‌రావును నర్సింగరావుకలిశారు. కలిసిన వారిలో మెదక్ ఎమ్మెల్సీ డా. యాదవ రెడ్డి, పార్టీ నాయకులు మల్లేశం గౌడ్, నాగరాజు గౌడ్, బాకీస్వామి, కొండపాక మండలం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గయ్య తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

1

గురువారం | 07 మార్చి 2024 | www.navatelangana.com

మున్సిపల్ అంచనా ఆదాయం రూ.51.07 కోట్లు

అంచనా వ్యయం రూ.50.88

నవతెలంగాణ-జోగిపేట



2024-25 సంవత్సరానికి గాను అందోల్ జోగిపేట మున్సిపల్ అంచనా ఆదాయం రూ.51.07 కోట్లు, అంచనా వ్యయం రూ.50.88గా ఏకగ్రీవ తీర్మానం చేశారు. మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య అధ్యక్షతన బడ్జెట్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ హాజరయ్యారు. మిగులు బడ్జెట్ రూ.6.66గా నిర్ణయించారు. పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తిరుపతి, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, శంకర్, రంగ సురేష్, హరికృష్ణగౌడ్, కె . నాగ రాజు, చందర్, మాధవి, రేఖా ప్రవీణ్, సుమిత్ర, భవాని, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మహాశివరాత్రి ఉత్సవాల కోసం మంత్రికి ఆహ్వానం

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవస్థానం బీరంగూడలో ఈనెల 7 నుంచి 10 తేదీ వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ, శాస్త్ర సాంకేతికశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ చైర్మెన్ బైస సుధాకర్ యాదవ్ మరియు పాలకమండలి సభ్యులు మంత్రిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్‌గౌడ్, మండలాధ్యక్షులు శశిధర్‌రెడ్డి, ఆలయ చైర్మెన్ బైస సుధాకర్ యాదవ్, పాలకమండలి సభ్యులు అరుణ నరేందర్ రెడ్డి, నిర్మల రమేష్, రమేష్ యాదవ్, గొల్ల మల్లేష్ యాదవ్, ఆశగారి లక్ష్మణ్, లక్ష్మీకాంతరావు, చంద్రశేఖర్, కుమ్మరి మహేష్, గోక మహిపాల్ రెడ్డి, దీపక్ గౌడ్, ఎల్సారి మల్లేష్ యాదవ్, బోయిని పెద్దులు, జనుముల శ్రీనివాస్, కుంచం ఎల్లయ్య , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విజయ్‌బాబుపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

అదనపు సానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయ్‌బాబును ఉద్యోగం నుంచి తొలగించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి స్థానిక శాసనసభ్యులు చింత ప్రభాకర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మున్సిపల్‌లో అనేక ఏండ్ల నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను అదనపు సానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయ్‌బాబు అక్రమంగా తొలగిస్తూ.. వారి స్థానంలో తనకుటుంబ సభ్యులకు, సొంత బామ్మర్దికి ఉద్యోగం ఇచ్చారన్నారు. ఉద్యోగాలు పోవడంతో కార్మికుల కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా స్పందించి.. విజయ్‌బాబును ఉద్యోగం నుంచి తొలగించాలన్నారు. లేని యెడల విధులు బహిష్కరిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. కాగా ఎమ్మెల్యే స్పందిస్తూ.. తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు సువర్ణ, యాదగిరి, శ్రీనివాస్, యాదయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



తొట్టెల కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని ఖానాపూర్(కె) గ్రామంలో ఉప్పరి సాయిలు మాజీ ఎంపీపీ కుమారుడు వెంకన్న కొడుకు తొట్టెల కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ తొట్టెల కార్యక్రమానికి కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపిటిసి అంజన్నసాగర్, ఖేడ్ ఆత్మ చైర్మెన్, పార్టీ మండలాధ్యక్షుడు రామ్‌సింగ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల పరిధిలోని రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సఫియా సుల్తానా మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భావిభారత పౌరులుగా ఎదగాలన్నారు.

నేడు జిన్నారం మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరం ప్రాంగణంలో నేడు(గురువారం) మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్టు జిన్నారం ఎంపీడీవో అరుణ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా సభ్యులకు, మహిళ ఉద్యోగులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈనెల 8న శివరాత్రి పర్వదినం సందర్భంగా ఏడో తేదీన ఈ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తారు

ట్రాఫిక్ సీఐగా శ్రవణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-పటాన్‌చెరు



పార్లమెంటు ఎన్నికల్లో బదిలీల్లో భాగంగా పటాన్‌చెరు నూతన ట్రాఫిక్ సీఐగా శ్రవణ్ కుమార్ బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న రామకృష్ణారెడ్డి బదిలీపై హైదరాబాద్ సీసీఎస్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రవణ్ కుమార్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అభివృద్ధి ప్రదాత దామోదర్ రాజనర్సింహ

- రూ.138.10 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- నేడు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు
- పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-జోగిపేట



ఆందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు మంత్రి దామోదర రాజనర్సింహ అడుగులు వేస్తున్నారు. జోగిపేట పట్టణంలో వ్యాపారాభివృద్ధికి, పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే అందోలు-జోగిపేట పట్టణంలో అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయించారు. అందులో భాగంగా రూ.138.10కోట్ల పనులకు నేడుశంకుస్థాపనలు చేయనున్నారు.

వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేస్తున్న ఆయన.. ఆ శాఖకు సంబంధించిన పనులను చేపట్టేందుకు, దానికి సంబంధించిన నిర్మాణాలను ఇక్కడ నెలకొల్పేందుకు శ్రీకారం చుట్టారు. జోగిపేటలో మల్టిస్పెషాలిటీ అసుపత్రి, నర్సింగ్ కళాశాల, హస్టల్ మంజూరుకు చర్యలు తీసుకుంటున్నారు.

రూ.138 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..

రూ.80 కోట్లతో మంజీరా నదిపై వంతెన ఏర్పాటు చేయనున్నారు. అందోల్-జోగిపేట నుంచి అజ్జమరి వరకు రోడ్డు నిర్మాణం చేసి.. నదికి ఇరువైపులా గ్రామాలను అనుసంధానం చేయనున్నారు. దాంతో ఆయా గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు.. చిలిపిచేడ్, హత్నూర కౌడిపల్లి మండలాల్లోని సుమారు 60 గ్రామాల ప్రయాణికులకు ప్రయాణ దూరం తగ్గుతుంది. జోగిపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు రవాణా సదుపాయంతో పాటు వ్యాపారాల అభివృద్ధికి తోడ్పడుతుంది.

రూ.20 కోట్లతో సంగుపేట నుంచి అన్నసాగర్ వరకు నాలుగు లైన్ల రోడ్డు, డివైడర్ మరియు బటర్ఫ్లై లైట్లు ఏర్పాటు చేయనున్నారు.

రూ.6కోట్లతో మున్సిపల్ భవనం నిర్మాణం..

రూ.2.5 కోట్లతో అందోల్ చెరువు సుందరీకరణ చేయనున్నారు. అంతేకాకుండా బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేసి.. అందోల్ చెరువును ఒక టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దనున్నారు. దాంతో పరిసర ప్రాంతాల ప్రజలు పట్టణానికి రావడంతో ప్రజల తాకిడి పెరిగి వ్యాపారం అభివృద్ధి చెందుతుంది.

రూ.2 కోట్లతో జోగిపేట స్టేడియం గ్రౌండ్ అభివృద్ధి, రూ.21 కోట్లతో మున్సిపల్‌లో సీసీరోడ్లు, రూ.4.15 కోట్లతో డిగ్రీ కళాశాల, బాలుర జూనియర్ కళాశాల, అందోల్ మహిళా పాలిటెక్నిక్, సంగుపేట మహిళా వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల ప్రహరీ గోడలు నిర్మాణం చేపట్టనున్నారు. రూ.2.13 కోట్లతో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్నారు.

ఇంటింటికీ కరపత్రాల పంపిణీ

ఈ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం ఇంటింటికి పంపిణీ చేశారు. వ్యాపార వాణిజ్య కేంద్రాలకు కూడా కరపత్రాలను అందజేశారు. కరపత్రాల్లో మంత్రి చేతుల మీదుగా నేడు చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలు పొందుపరిచారు. ప్రజలు వాటిని చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.





జిన్నారం తహసీల్‌లో కలెక్టర్ తనిఖీలు

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల రెవెన్యూ కార్యాలయాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధరణి స్పెషల్ కార్యక్రమానికి సంబంధించిన కార్యకలాపాలను పరిశీలించారు. తహసీల్దార్ బిక్షపతిని ధరణికి సంబంధించిన కార్యక్రమాలు ఏ రకంగా చేస్తున్నారంటూ స్పెషల్ డ్రైవ్ వివరాలు అడిగి.. పలు సూచనలు చేశారు. దాదాపు 60 శాతం వరకు పూర్తయ్యి అంటూ తాసిల్దార్ బిక్షపతి వివరించారు. 991 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇది ఇలా ఉండగా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో పలువురు జిన్నారం రెవెన్యూ కార్యాలయం వద్ద ముచ్చటించారు. పలువురు ధరణికి సంబంధించిన అంశాలను కలెక్టర్ కు నివేదించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తాసీల్దార్ మల్లిఖార్జున స్వామి, స్థానిక రెవిన్యూ అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు

నవతెలంగాణ-రామచంద్రాపురం

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బీహెచ్ఈఎల్ బ్రహ్మ కుమారీస్ కేంద్రం వారు బీహెచ్ఈఎల్, బీరంగూడ, అశోక్‌నగర్, ఎంఐజీ, తెల్లాపూర్‌లో పలు రకాల కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు బ్రహ్మకుమారిస్ జాతీయ మీడియా కోఆర్డినేటర్ సరళ మరియు బ్రహ్మ కుమారీల స్థానిక ముఖ్య కేంద్ర నర్వాహకులు బీకె నిర్మల తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడు(గురువారం) ఉదయం 8 గంటలకు భేల్ ముఖ్య కేంద్రం టెంపుల్ కాంప్లెక్స్ భేల్ టౌన్షిప్లో జరిగే పరమాత్మ శివుని జెండా ఆరోహణ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు అనేక బ్రహ్మకుమారి, కుమారులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేబీ రాజా, జనరల్ మేనేజర్ భార్గవ, తెల్లాపూర్ మునిసిపల్ చైర్ పర్సన్ లలిత సోమిరెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప, ముప్పలనేని శివ తెలుగు సినిమా దర్శకులు, అక్కినేని శ్రీధర్ తదితర పుర ప్రముఖులు విచ్చేయనున్నారన్నారు. మార్చ్ 8,9 తేదీల్లో బీరంగూడ మల్లికార్జున స్వామి ఆలయంలో సహస్ర లింగ దర్శనం, 108 లింగ దర్శనం, తెల్లాపూర్, ఎంఐజి బ్రహ్మకుమారి కేంద్రాల ద్వారా లింగ అభిషేక కార్యక్రమాలు నిర్వహింప బడతాయన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

బీవీఆర్‌ఐటీలో విద్యుత్ వాహనాల పోటీలు

- దక్షిణ భారతదేశంలోనే మొదటిసారిగా ఈ పోటీల నిర్వహణ
- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ సెక్రెటరీ జయేష్ రంజన్
- బుధవారం అట్టహాసంగా ప్రారంభం

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో 'ఈ-బాజా విద్యుత్ వాహనాల జాతీయ పోటీలు' బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు బుధవారం(6వ తేది) నుంచి 11వ తేదీ వరకు వారం రోజులపాటు వైభవంగా జరగనున్నాయి. ఈ పోటీలకు దేశంలోని 80 ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 2400 మంది విద్యార్థులు పాల్గొని.. వారు తయారు చేసిన వాహనాలను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్ హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నర్సాపూర్ బీవీఆర్ఐటి కళాశాల, శ్రీ విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ లా ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ బాజా సై ఇండియా 2024, 17వ ఎడిషన్ విష్ణు మోటార్ స్పోర్ట్స్ సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ పోటీలతో ఈ బాజావిభాగంలో ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సృజనాత్మకత శ్రేష్ఠతను పెంపొందించడమే పోటీల లక్ష్యమన్నారు. ఈ పోటీలు దక్షిణ భారతదేశంలోనే మొదటిసారిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరు రోజులపాటు జరిగే ఈ బాజా పోటీలకు దేశంలోని వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని.. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఆయా పరిశ్రమల ప్రతినిధులు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఇంజనీర్ హీరో టాకీ హర డే ,వ్యాపార కేంద్రం టెక్నాలజీ రోనాల్డ్ నిసర్, బీవీఆర్ఐటీ కళాశాల డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబే, ఇండస్ట్రీ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీ రిలేషన్స్ సతీష్ పరుచూరి, మేనేజర్ బాపిరాజు, ఏవోలు అశోక్ రెడ్డి, సురేష్ అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.







కౌటిల్యాలోని మౌలిక సదుపాయాలు అద్భుతం

- ప్రశంసించిన జర్మనీ రాయబారి డా.ఫిలిప్ అకెర్‌మాన్
- జర్మనీకి వాణిజ్య, వ్యాపార భాగస్వామిగా భారత్

నవతెలంగాణ-పటాన్‌చెరు



కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ)లోని మౌలిక సదుపాయాలు, వనరులు, పర్యావరణం, అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా ఉన్నాయని, ఇక్కడ విద్యనభ్యసించే వారంతా తమ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జర్మనీ రాయబారి డాక్టర్ ఫిలిప్ ఆకెర్‌మాన్ సూచించారు. కేఎస్ పీపీ విద్యార్థులతో బుధవారం ఆయన ముఖాముఖి నిర్వహించారు. గతంలో (2010కి పూర్వం) తాను ఇండియాలోని జర్మనీ తరపున పనిచేశానని, అప్పటికీ ఇప్పటికీ జరిగిన అభివృద్ధి వర్ణనాతీతమన్నారు. జర్మనీకి వాణిజ్య, వ్యాపార భాగస్వామిగా భారతదేశం ప్రావఖ్యత పెరుగుతోందని డాక్టర్ అకెర్మాన్ అన్నారు. రెండు దేశాల మధ్య ఖచ్చితమైన ఆలోచనలు, పొత్తుల అవసరాన్ని నొక్కి చెప్పారు. భారతీయ విద్యార్థుల పనితీరు, నీతి, అంకితభావాలను ప్రశంసించారు. జర్మనీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న భారత విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని, చాలా మంది ఇంజనీర్లు అక్కడే స్థిరపడుతున్నట్టు చెప్పారు. జర్మనీ సరళ వలస విధానం, భారతదేశం- ఐరోపా సమాఖ్యల సరళ వాణిజ్య ఒప్పందాలు, ఇంధన విధానం, ప్రపంచ భద్రత, అంతర్జాతీయ వాణిజ్యంతో సహా అనేక అంశాలపై డాక్టర్ అకెర్మాన్ ప్రసంగించారు. ఆయా సమస్యలపై జర్మనీ విధానంపై లోతైన అవగాహనను కల్పించడంతో పాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. జర్మనీ రాయబార కార్యాలయం, కేఎస్ పీపీల మధ్య బలమైన భాగస్వామ్యాన్ని ప్రస్తావిస్తూ, విద్యార్థి హరీ శ్వర్ చేసిన వందన సమర్పణతో ఈ ముఖాముఖి కార్యక్రమం ముగిసింది. కేఎస్ పీపీ తన విద్యార్థుల విద్య, అనుభవాలను మెరుగుపరచడానికి ప్రపంచ నాయకులతో అర్థవంతమైన చర్చ, జ్ఞాన మార్పిడిని కొనసాగించడం పట్ల ఆసక్తిని ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ ద్వారా వ్యక్తపరుస్తోందన్నారు.

రైతు నేస్తంపై విస్తృత అవగాహన కల్పించాలి



నవతెలంగాణ-జిన్నారం

తెలంగాణ రాష్ట్రంలోని 110 రైతు వేదికలలో రైతు నేస్తం అనే కార్యక్రమన్ని హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ప్రారంభించగా.. జిన్నారం మండలం సోలక్‌పల్లిలో రైతు వేదిక వద్ద జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రైతాంగం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆసక్తిగా సీఎం సందేశం విన్నారు. రైతాంగానికి ఉత్తమ సేవలు అందించడం, సీజనల్ వారీగా పంటల సాగు ఎరువుల విధానం, ఆర్గానిక్ పంటలు మార్కెటింగ్, 26 రకాల పంటల కు వానాకాలం, రబీ సీజన్లో ఏ పంటలు పండించాలి పంటలపై బీమా సౌకర్యం కల్పించి రైతులకు మేలు చేయడం లాంటి అంశాలను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. సోలక్పల్లి రైతు వేదిక వద్ద కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. జిల్లా లో రైతు నేస్తం కార్యక్రమంపై విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికార యంత్రాంగం వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. సోలక్పల్లి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయాధికారి నర్సింహా, జిన్నారం వ్యవసాయ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీటీసీలు స్వాతి ప్రభాకర్ రెడ్డి జానా బాయ్, పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణాధికారులు , మార్కెటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని కూడా అబద్ధాలు మాట్లాడడం సిగ్గుచేటు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రధాని హోదాలో ఉండి కూడా అబద్ధాలు మాట్లాడడం అత్యంత సిగ్గుచేటని.. పటాన్‌చెరు నియోజకవర్గానికి, ఉమ్మడి మెదక్ జిల్లాకు బీజేపీ చేసింది శూన్యం అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరులో జరిగిన బీజేపీ సమావేశంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని.. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ బయటకి తీయట్లేదని కాబట్టి ఇద్దరూ ఒకటే అని చెప్పడం అత్యంత దారుణమన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు అనేక ప్రభుత్వ పరిశ్రమలు, సంస్థలను నెలకొల్పిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన చట్టాల పైన దేశవ్యాప్తంగా గడిచిన తొమ్మిదేండ్లలో అనేక పోరాటాలు జరిగాయన్నారు. రైతాంగ పోరాటంలో 800మంది రైతులు వీరమరణం పొందినప్పటికీ మోడీ మాట్లాడలేదని దుయ్యబట్టారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికల వేల ఇలాంటి నాటకాలు ఆడడం వారికి కొత్తేమి కాదని విమర్శించారు. గత తొమ్మిదేండ్ల కాంలో రాష్ట్రంలో ప్రాజెక్టుల పైన అవినీతి జరుగుతుంటే కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉన్నదన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో సీబీఐ ఎమ్మెల్సీ కవితను దోషిగా ప్రకటించినప్పటికీ.. అరెస్టు చేయకపోవడం చూస్తుంటే బీజేపీకి, బీఆర్ఎస్‌కు మధ్య ఉన్న చీకటి ఒప్పందం అర్థమవుతున్నదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ అవిభక్త కవలలని కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ తిప్పి కొడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అతీక్, లక్ష్మారెడ్డి, రాజు, యువరాజ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాగుపాముతో దోస్తీ..

హరీష్‌రెడ్డికి పొలంలో రెండ్రోజులకొకసారి దర్శనమిస్తున్న పాము..

15 రోజుల్లో ఆరుసార్లు కాపాడిన హరీష్‌రెడ్డి..

నవతెలంగాణ-కౌడిపల్లి





మనుషులతో స్నేహం చేస్తే మోసాలు జరిగి ఒకరి ప్రాణాలు ఒకరు తీసుకుంటున్న ఈ కాలంలో ఏకంగా నాగుపాముతో గత ఆరు నెలలుగా హరీష్‌రెడ్డి స్నేహం చేస్తున్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని భుజరంపేటలోని వ్యవసాయ క్షేత్రంలో ఆరు నెలల నుంచి నాగుపాముతో హరీష్‌రెడ్డి స్నేహాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన జీవన్‌రెడ్డి గత కొన్నేండ్ల క్రితం 14 ఎకరాల భూమిని భుజరంపేట శివారులో కొనుగోలు చేసి అందులో వ్యవసాయం చేయిస్తున్నాడు. ఆ భూమిలో హరీష్‌రెడ్డి వ్యవసాయం చేస్తుండగా.. గత కొన్ని రోజుల క్రితం నాగుపాము వ్యవసాయ పొలంలోకి రాగానే చంపాలని అనుకున్నాను. కానీ నాగుపాము కావడంతో వదిలేశాను. మళ్లీ రెండు రోజులకొకసారి గత 15 రోజులుగా ఆరుసార్లు పాము వచ్చింది. వ్యవసాయ క్షేత్రం చుట్టూ జాలి వేయడంతో జాలిలో పాము ఇరుక్కు పోవడంతో కూలీల సహకారంతో అ పామును ఆరుసార్లు కాపాడానని హరీష్‌రెడ్డి తెలిపారు. అప్పటి నుంచి పాము ఎన్నిసార్లు కనిపించినా ఏమీ అనడం లేదన్నారు. రెండు రోజుల క్రితం వేప చెట్టుపై పడిగ విప్పి ఉండడంతో అది హరీష్‌రెడ్డి తన సెల్ ఫోన్లో చిత్రీకరించి సోషల్ మీడియాలో పెట్టడంతో ఆ వీడియో ప్రస్తుతం హల్చల్ చేస్తుంది.

సిలిండర్ పేలి.. కారు గ్యారేజీలో భారీ మంటలు

నవతెలంగాణ -నారాయణఖేడ్ రూరల్



నారాయణఖేడ్ పట్టణంలోని కరస్‌గుత్తి రోడ్డు కాకతీయ స్కూల్ ఎదుటగల మంగళ్ కారు గ్యారేజ్‌లో బుధవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. రిపేర్ కోసం వచ్చిన కారులో గల సిలిండర్ హఠాత్తుగా పేలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో ఒక కారు నుంచి ఇంకో కారుకు మంటలు అంటుకున్నాయి. గ్యారేజీలో ఉన్న సిలిండర్‌లు కూడా పేలడంతో భారీ శబ్దాలు వచ్చాయి. దాంతో చుట్టుపక్కల గల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గ్యారేజ్లో సుమారు 9 కార్లు ఉన్నాయని.. వాటిల్లో ఉన్న ఓ కొత్తకారు కూడా కాలి బూడిదయింది. సుమారు రూ.30 నుంచి 40 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. ఫైర్ ఇంజన్‌లు కొద్దిగా ఆలస్యంగా రావడంతో కార్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఈ మేరకు నారాయణఖేడ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న డీసీసీ కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని.. జరిగిన ప్రమాదం, సంభవించిన గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు.

అందోల్ మండలంలో రైతునేస్తం..

నవతెలంగాణ-జోగిపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం'లో భాగంగా ఆందోల్ మండలం డాకూర్ రైతువేదికలో బుధవారం వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు పంటబీమా కల్పించాలని, పంటనష్టం జరిగినపుడు పెట్టుబడి డబ్బులు తిరిగి వారికి వచ్చే విధానం ఉండాలన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి రైతులను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవడానికి కొత్త వ్యూహాలను రూపొందించడానికి, ప్రస్తుత వ్యవస్థను అప్గ్రేడ్ చేయడానికి, వ్యవసాయ కార్యక్రమాలను బలోపేతం చేయడానికి రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ఇన్ యూనిట్లను ప్రభుత్వం ఆమోదించి ందన్నారు. ప్రతి అసెంబ్లీ వర్గానికి ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తారన్నారు. వ్యవసాయంపై అవగాహన, ఉత్పత్తిని పెంచాలనే లక్ష్యంతో మనం రైతు నేస్తం అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల్ స్పెషల్ ఆఫీసర్ గీత, వ్యవసాయ సహాయ సంచాలకులు అరుణ, మండలం వ్యవసాయ అధికారిణి విజయ రత్న, అందోల్ డివిజన్‌కి చెందిన అందరూ వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
గురువారం | 07 మార్చి 2024 | www.navatelangana.com

వైభవంగా మల్లికార్జున స్వామి ఆలయ ఉత్సవాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండల పరిధిలోని కాకిజన్వాడ మల్లికార్జున స్వామి ఆలయ జాతర ఉత్సవాలు మొదటిరోజైన బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ జాతరలో కాంగ్రెస్ మాజీ ఎంపీ సురేష్ శెట్కర్ గ్రామ స్తులు, నాయకులతో కలిసి పాల్గొ న్నారు. శివలింగానికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన్ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అత్యత పవిత్రంగా ఈ ఉత్సవాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు న్యాల్కల్ సొసైటీ చైర్మెన్ సిద్ధి లింగయ్య స్వామి, రాజేష్, మోహన్ రెడ్డి, రాములు, కాశన్న దశరథ్, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



బంజారా ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు ప్రోత్సహకంగా మెటీరియల్‌ను అందిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాజరై మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సా హకంగా ప్యాడ్లు, పెన్నులు అందించడం చాలా అభినందనీ యమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. అలాగే పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని సంఘ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ సెట్కర్ పిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి గుండు లక్ష్మణ్, దేవి సింగ్, పొమ్యా నాయక్, విశ్వనాథం, మన్మధ కిషోర్, శంకర్, భగవాన్ దాస్, నెహ్రూ నాయక్, సంజీవరెడ్డి, లక్ష్మణ్ రావ్, ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ న్యాయ సేవధికారి సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఉత్తర్వుల ఆదేశాలతో జిల్లా న్యాయ సేవధికారి సంస్థ చైర్మెన్ కే.ప్రభాకర్‌రావు అధ్యక్షతన బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం జిల్లా జడ్జి కే.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ.. మహిళలు అందరూ ఎంతో ఉన్నతంగా ఎదగాలన్నారు. మహిళా చట్టాలపై, గృహహింస, పోస్కో, సైబర్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న న్యాయ సహాయం కోసం న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించాలన్నారు. మహిళా న్యాయవాదులకు, జిల్లా ప్రాంగణంలోని జిల్లా ప్రాంగణంలోని మహిళా అధికారులను శాలువాతో సత్కరించి మేమెంటోలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో న్యాయమూర్తులు జి.సుదర్శన్, పి.కృష్ణార్జున, జి. సునీత రవీంద్రారెడ్డి, ఎం. లావణ్య, రాధాకృష్ణ చౌహన్, మెజిస్ట్రేట్ జడ్జిలు పి.లక్ష్మణ్ చారి, శాలిని, సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సయ్యద్ అజ్మత్ ఉల్లా హుసేన్‌ను కలిసి ప్రముఖులు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మెన్‌గా నియామకమైన సయ్యద్ అజ్మత్ ఉల్లా హుసేనిను ఎమ్మెల్యే సోదరుడు పట్లోల్ల సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ నారాయణరెడ్డి, ముక్టాపూర్ సంగన్న న్యాయవాది, అనిల్‌లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్

ఆస్తి పన్నులపై ప్రభుత్వం ప్రకటించిన రాయితీని సద్వినియోగం చేసుకోవాలని అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి అన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి బకాయి ఆస్తి పన్నులపై 90 శాతం వడ్డీ మాఫీ చేశామన్నారు. బకాయిలను ఒకేసారి చెల్లిస్తే 10శాతం వడ్డీతో కలిపి ఆస్తిపన్ను చెల్లింపు చేసే అవకాశం కల్పించామన్నారు. ఇదేసమయంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి 31లోపు చెల్లించాలని, లేనిపక్షంలో 2శాతం వడ్డీ విధిస్తారన్నారు. ఆస్తిపన్ను చెల్లింపు విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాలయం ప్రత్యేక కౌంటరులో అడిగి నివృత్తి చేసుకోవాలని కోరారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బస్సులు ఆపాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బస్సు ఆపాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అధ్వర్యంలో ఆర్టీసీ కంట్రోలర్ సత్తయ్యకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నుంచి విద్యార్థులు ఆర్టీసీ బస్సులు ఎక్కితే.. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బస్సులు ఆపడం లేదన్నారు. ఎందుకు ఆపడం లేదని డ్రైవర్లను విద్యార్థులు ప్రశ్నిస్తే.. మేము ఆపము, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారన్నారు. అటు శంకరంపేట్ నుంచి వచ్చే విద్యార్థులకు కూడా ఇదే పరిస్థితి ఉన్నదన్నారు. అదేవిధంగా మాసన్పల్లి ఏరియాలో కోవిడ్-19 కు ముందు బస్సు ఉండేదని.. ఇప్పుడు ఆ బస్సు కూడా ఆపేశారన్నారు. ఇలా అనేక బస్సులు నిలిపివేశారని దీని వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో విద్యార్థులు చదువుకు దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతిందని.. అలాంటి తరగతి గదికి విద్యార్థులు దూరం అవుతున్నారని మండిపడ్డారు. కాబట్టి విద్యార్థులు ఇబ్బందులు పడకుండా బస్సులు నిలపాలని లేని యెడల భవిష్యత్తులో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంజి, అప్పర్, పండరి తదితరులు పాల్గొన్నారు



మా హెల్త్ కేర్ ప్రారంభం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మండలంలోని పోతన్‌పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లభక్షి కుమారుడు సల్లద్దీన్ ఏర్పాటు చేసిన 'మా హెల్త్ కేర్' ఏజెన్సీని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్‌రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నగేష్,మాజీ ఎంపీపీ షాదుల్ సాబ్ కంగ్టి, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తయార్ అలీ, రాంచేందర్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీలు, రాములు, నావాజ్, అల్లభక్షి తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలి

- ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నిరసనలు

నవతెలంగాణ-సంగారెడ్డి, జహీరాబాద్

ప్రభుత్వం ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో, జహీరాబాద్‌లోని ఐబీ గెస్ట్‌హౌస్ వద్ద ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ధర్నా చేపట్టారు. అనంతరం జహీరాబాద్‌లో జాతీయ రహదారి -65పై ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా సందర్భాల్లో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. ప్రజలకు ఉచిత వాగ్దానాలు ఇచ్చి.. అనంతరం మొండిచేయి చూపడం కాంగ్రెస్ ప్రభుత్వానికే అలవాటే అని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజల నుంచి రూ.20వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటున్నదని మండిపడ్డారు. గతంలో ఎల్ఆర్ఎస్ వద్దు, భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. నేడు మాట తప్పిందని మండిపడ్డారు. నాడు ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడమే అన్న కాంగ్రెస్ నేతలు... ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పాలన్నారు. అప్పుడు ఎల్ఆర్ఎస్ వద్దు అంటూ మాట్లాడిన రేవంత్, భట్టి విక్రమార్క, సీతక్క, కోమటిరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి వంటి కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు ప్రజల పక్షాన పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరయ్య యాదవ్, జైపాల్ రెడ్డి , దేశ్ పాండే ,నరహరి రెడ్డి , శివరాజ్ పాటిల్, ఆత్మకూర్ నగేష్, చింత గోపాల్, కొండల్‌రెడ్డి, జహీరాబాద్‌లో మండల మాజీ మున్సిపల్ చైర్మన్ మాంకల్ సుభాష్, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప,మాజీ ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం,మాజీ న్యాలకల్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ కౌన్సిలర్‌లు నామ రవికిరణ్, రాములు నేత, బండి మోహన్, మోతీరాం, పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

కల్హేర్ : మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సంజీవరావు పాటిల్.. స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు తాజా మాజీ సర్పంచ్‌లతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ రావు పాటిల్





మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దోచుకునేందుకే ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు కోరింద న్నారు. లాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రా మాధ్యక్షులు యాదవరావు, సర్పంచ్ సంగం రవీందర్ పాటి ల్, నర్సాగౌడ్, నాగ్ శెట్టి పాటిల్, ఉప సర్పంచ్ రాజు, నాయ కులు యోహాన్, రాజు, శ్రీను, అశోక్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



రథయాత్ర కరపత్రం ఆవిష్కరించిన మంత్రి దామోదర

నవతెలంగాణ-ఝరాసంగం

మండలం పరిధిలోని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం వ్యవస్థాక పీఠాధిపతులైన దత్తగిరి మహారాజ్ 45వ వార్షిక అమరథితి సందర్భంగా ఈనెల 20 నుంచి 27 వరకు బేల్లాపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం నుంచి బర్దిపూర్ ఆశ్రమం వరకు కొనసాగే రథయాత్ర (పాదయాత్ర పల్లకి సేవ) కరపత్రాన్ని బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా ఆవిష్కరించినట్టు ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ తెలిపారు. ఏడ్రోజుల పాటు కొనసాగే రథయాత్ర పాదయాత్ర పల్లకి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అవధూత గిరి పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన భజన, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

రైతునేస్తం రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని రైతువేధికలో బుధవారం నిర్వహించిన రైతు నేస్తం రివ్యూ ప్రోగ్రాంలో జిల్లా ఏడి నూతన కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ సమత మరియు నియోజకవర్గం వ్యవసాయ అధికారులతో కలిసి నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సూచనలు, సలహాలు వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా గృహలక్ష్మి, ఉచిత కరెంట్, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీలో పది లక్షల వరకు బీమా లాంటి పథకాలను అమలు చేస్తున్నదన్నారు. త్వరలోనే 6 గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిర్గాపూర్ గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడీ నూతన కుమార్, ఆర్టికల్చర్ ఆఫీసర్ సమత, ఎంపీటీసీ పిరప్ప, మాజీ సర్పంచ్ స్వప్న, శంకరయ్య, స్వామి, పార్టీ మండలాధ్యక్షులు మనిష్ పాటిల్, మహేశ్వర్ సెట్, రైతు సమన్వయ మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

8 వారాల ఉపాధి బకాయిలను వెంటనే ఇవ్వాలి

- పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీళ్లు, కనీస సౌకర్యాలు కల్పించాలి.
- ప్రతి కూలీకి పారా, గడ్డపార, కొడవలి, తట్ట, గొడ్డలి పనిముట్లను ఇవ్వాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. నర్సిములు డిమాండ్

నవతెలంగాణ-సదాశివపేట

ఉపాధి హామీ కూలీలకు బకాయి ఉన్న 8 వారాల డబ్బులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.నర్సిములు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సదాశివపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బుధ వారం ఉపాధి హామీ పని ప్రదేశాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ.. కొల్కూర్, నిజాం పూర్, తిమ్మన్నగూడ గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశా లను సందర్శించినట్టు చెప్పారు. ఉపాధిలో అనేక మార్పులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని కూలీలు గద్దె దించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర సాఫ్ట్‌వేర్‌ను కేంద్రం చేతిలోకి తీసుకొని పనుల్లో అనేక మార్పులను చేస్తున్నదన్నారు. జియో ట్యాగింగ్ పేరుతో వర్క్ ఐడి దగ్గర ఫోటోలు దింపే సిస్టంను తీసుకువచ్చిందని.. తద్వారా కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో కూడా నిధుల్ని తగ్గిస్తూ వస్తున్నదన్నారు. అంతేకాకుండా పెట్టిన బడ్జెట్ కూడా గతేడాది చేసిన పనులకే సరిపోయే విధంగా మాత్రమే ఉన్నదన్నారు. రెండు లక్షల కోట్లు ఉపాధి హామీకి కేటాయిస్తే తప్పా..



ఉపాధి పనులు దొరికే పరిస్థితి లేదన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 10 ఏండ్ల కాలంలో పనిముట్లు, టెంట్లు, మంచినీరు, మెడికల్ కిట్ల లాంటి సౌకర్యాల్ని కట్ చేసిందన్నారు. 8 వారాలుగా కూలీలు పనిచేస్తే 15 రోజుల లోపల ఇవ్వాల్సిన కూలీ డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వాలను ప్రశ్నించారు. పేదలైన కూలీలు డ్వాక్రా చిట్టీలు కట్టుకోవడం ఇతర ఖర్చులకు అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. కాబట్టి వెంటనే ఉపాధి ఎనిమిది వారాల బకాయిలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోజుకు రూ.800 కూలీ ఇస్తే మాత్రమే.. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలు బతికే పరిస్థితి లేదన్నారు. ఏడాదిలో 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఉపాధి బకాయిలు వెంటనే ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెల్వరాజ్, సంతోషమ్మ, పెంటయ్య, నాగరాజు, హుస్సేన్, శ్రీనివాస్, సువర్ణ, సుశీల, సంజీవులు, విట్టల్, నారాయణ, మహేష్, వెంకటేష్, దశరథ్, గోపాల్, యేసు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ 'గృహజ్యోతి' వర్తింప చేయాలి

- స్థానిక ఏడీ ఆఫీస్ ఎదుట నిరసన

నవతెలంగాణ-సదాశివపేట

ప్రజలందరికీ గృహజ్యోతి పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాన్ని ప్రజలందరికీ వర్తింపచేయాలన్నారు. గృహజ్యోతి కోసం చాలామంది దరఖాస్తులు పెట్టుకున్నప్పటీ.. కొంతమందికి మాత్రమే ఈనెల జీరో కరెంట్ బిల్లు వచ్చిందన్నారు. అర్హులందరికీ ఈ పథకాన్ని అమలు చేయాలన్నారు. అదేవిధంగా 200 యూనిట్లు దాటి ఒక్క యూనిట్ పెరిగినా.. మొత్తం బిల్లు చెల్లించాలని చెప్తున్నారని అలా కాకుండా పెరిగిన యూనిట్ల వరకే బిల్లులు వసూలు చేసేలా విధివిధానాల్లో మార్పులు చేయాలన్నారు. అలాగే ఒక రేషన్ కార్డు కింద ఉన్న ఒక కుటుం బాన్ని మాత్రమే ఈ పథకం కింద తీసుకోవడం సరికాదన్నారు. ఒక రేషన్ కార్డులో పేరు ఉన్నవారు రెండు మూడు కుటుం



బాలుగా విడిపోయి బతుకుతున్నారన్నారు. వారంతా ఒకే ఇంట్లో వేరువేరు పోర్షన్లలో వేరువేరు ఇండ్లలో ఉంటున్నారన్నారు. కానీ ప్రభుత్వం వారందరినీ ఒకే కుటుంబం లెక్క కట్టి ఒక్కరికే ఈ పథకాన్ని వర్తింప చేస్తుందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఒకే రేషన్ కార్డులో ఎంతమంది ఉంటే వారందరికీ కూడా గృహజ్యోతి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు ఏసోబు, టి.అనిల్, పార్టీ నాయకులు ఎండి ఖయ్యూం, మహేష్, శ్రీకాంత్, రాజు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తి రక్షణకు బడ్జెట్‌లో రూ.5000 కోట్లు కేటాయించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కల్లుగీత వృత్తి రక్షణ కోసం బడ్జెట్‌లో రూ.5000 కోట్లు కేటాయించాలని జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశాన్ని బుధవారం ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.15 కోట్లు విడుదల చేయడం పట్ల హర్షం ప్రకటిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది సరిపోదని.. భవిష్యత్తులో కల్లుగీత వృత్తి సంక్షేమం కోసం, కార్మికుల ఉపాధి కోసం బడ్జెట్లో రూ.5000 కోట్లు కేటాయించి, వాటిని ఖర్చు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన కల్లుగీత కార్మికులందరికీ పెన్షన్ మంజూరు చేయాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసుకున్న కల్లుగీత సొసైటీలకు ప్రతీ సొసైటీకి రూ.50 లక్షలు సబ్సిడీ మంజూరు చేసి ఉపాధి కల్పించాలని కోరారు. ఈత తాటి చెట్ల పెంపకంకు 560 జీవో ప్రకారం 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని.. లేనియెడల కొనుగోలు చేసి ఇవ్వాలన్నారు. అక్రమంగా నడుస్తున్న మద్యం బెల్ట్ షాపులను అరికట్టి కల్లుగీత కార్మికుల ఉపాధిని కాపాడాలన్నారు. సంగారెడ్డిలో గౌడ కమ్యూనిటీ భవనానికి కోటి రూపాయలు మంజూరు చేయాలన్నారు. ఈనెల 15వ తేదీ నుండి వచ్చే నెల 30 వరకు సంఘం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేయాలని భవిష్యత్తు ప్రణాళిక రూపొందించినట్టు చెప్పారు. సమస్యల సాధన కోసం అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులకు, మండల స్థాయిలో తహసీల్దార్లకు, ఆర్డీవోలకు వినతి పత్రాలు అందజేస్తామన్నారు. ఏప్రిల్ 2న సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా సామాజిక కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, పాపన్న చరిత్ర సాంస్కృతిక కార్యక్రమాలు జరపాలని, సంఘం నూతన మండల కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా మండల స్థాయి కార్యకర్తల శిక్షణ తరగతులు నిర్వహించాలని ప్రణాళికలు రూపొందించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమాలలో జిల్లాలోని గౌడ సోదరులు కల్లుగీత కార్మికులు గౌడ ప్రజా ప్రతినిధులు, వృత్తి శ్రేయోభిలాషులు అధికారులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, హరీష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మల్లేశం గౌడ్, ప్రతాప్ గౌడ్, రంగాగౌడ్, మల్లేశం గౌడ్, సత్యనారాయణ గౌడ్, అనిల్ గౌడ్, జైగౌడ మహిళా రాష్ట్ర కార్యదర్శి అనురాధ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, పవన్ గౌడ్, వీరేశం గౌడ్ పాల్గొన్నారు.

మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- 60 లక్షలకు పైగా ఉన్న మున్నూరు కాపులు
- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య

నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నాయికోటి రాజుతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాటాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపులు 60 లక్షలకు పైగా ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వాలు మున్నూరు కాపులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి.. నెరవేర్చలేదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 500 కోట్లతో అక్కడి ప్రభుత్వం మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా మున్నూరు కాపు భవనం హైదరాబాద్ నగరంలో అందుబాటులో ఉందని,ఆ భవన నిర్మాణానికి 20 కోట్లు, విద్యార్థులకు హాస్టల్ నిర్మాణానికి రూ.5 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు మున్నూరు కాపు సంఘం తరపున కలిసి ఫైనాన్స్ కార్పొరేషన్ గురించి



మేనిఫెస్టోలో పెట్టాలని తెలపడం జరిగిందన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే మేనిఫెస్టోలో మున్నూరు కాపు సంఘం ఫైనాన్స్ కార్పొరేషన్ గురించి పొందుపరిచిందన్నారు. బీసీలలో ఉన్న కొన్ని కులాలకు రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఒక విధంగా సహాయ సహకా రాలు అందజేస్తున్నాయని, మున్నూరు కాపులకు మాత్రమే అన్యాయం జరుగుతుందన్నారు. ఫైనాన్స్ కార్పొరేషన్ గురించి గత ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లామని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందే న్యాయమైన తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు నాయికోటి యాదగిరి, పవన్ ఆకుల, రాజు, నాయికోటి వెంకటేష్, మున్నూరు కాపు గౌరవ అధ్యక్షులు బుచ్చయ్య, మేకల శంకర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మోడీ సభ విజయవంతం చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

మోడీ సభ విజయవంతం చేసిన కార్యకర్తలకు బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సంగారెడ్డి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. మంగళవారం పటాన్చెరువులో దేశ ప్రధాని నరేంద్ర మోడీ విజయసంకల్ప సభ విజయవంతం చేసిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు పోలీస్ యంత్రాంగానికి, రెవెన్యూ డిపార్మెంట్‌కు, ఎస్‌హెచ్ డిపార్మెంట్ వారికి, జిహెచ్ఎంసి వారికి, పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. నరేంద్ర మోడీ సభను చూస్తుంటే ఎన్నికల శంఖారావం ప్రారంభించినట్లు ఉందన్నారు. ఇదే ఉత్సాహంతో రెండు పార్లమెంటు నియోజకవర్గ లు గెలుచుకునేంతవరకు ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి



అనంతరావు కులకర్ణి, కొలుకూరు రాజశేఖర్ రెడ్డి, మాణిక్యరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి రాజు గౌడ్, బీజేపీ నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ అధికారులందరూ నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

వ్యవసాయ అధికారులందరూ ప్రభుత్వ నిబంధనలను క్రమం తప్పకుండా పాటించాలని మండల ప్రత్యేక అధికారి వసంతకుమారి అన్నారు. జహీరాబాద్ డివిజన్‌లోని హుగ్గెల్లి రైతు వేదికలో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల నుండి 150మంది రైతులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
మెదక్
గురువారం | 07 మార్చి 2024 | www.navatelangana.com

మెదక్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా నూతన కలెక్టర్‌గా రాహుల్ రాజ్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. అదిలాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించిన రాహుల్ రాజ్‌ను ప్రభుత్వం మెదక్ జిల్లా కలెక్టర్‌గా నియమించడం జరిగింది. ఉదయం 10:30 గంటలకు మెదక్ జిల్లా ఐడిఓసి కార్యాలయంలో సిటిసిపై సంతకాలు చేసి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతి, ప్రజా పాలన కార్యక్రమం అమలుతీరు, ధరణి, జిల్లాలో తాగునీటి సమస్య, ఏడుపాయల జాతర నిర్వహణ విధానం, వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, భూసేకరణ, ప్రజావాణి కార్యక్రమం, తదితర అంశాలపై కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులతో చర్చించారు. అంతకుముందు అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్, ఆర్డీవో రమాదేవి, కలెక్టర్ కార్యాలయ ఏవో యూనిఫ్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జెడ్పి సీఈవో ఎల్లయ్య, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ నరసింహులు, ఏడి మైన్స్ జయరాజ్ ఇతర శాఖల అధికారులు నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం ప్రారంభం



నవ తెలంగాణ-నర్సాపూర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదికలో బుధవారం నర్సాపూర్ వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణాధికారులు రైతులు పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను తిలకించారు. అధికారులు కూడా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. రైతులకు అధునాతన పద్ధతిలో సాగు చేయు విధానం పంటల పరిరక్షణ విధానం వంటి తదితర అంశాలను ఎప్పటికప్పుడు ఈ వీడియో ద్వారా వివరించనున్నట్లు అధికారులు తెలిపారు. అంతేగాక ఈ వీడియో కాన్ఫరెన్స్ ప్రతిరోజు సీఎం రేవంత్ రెడ్డి సైతం వీక్షించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సంధ్యారాణి, ఏవో అనిల్ కుమార్, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, ఎంపీటీసీలు ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్ గుప్తా, లక్ష్మీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం



నవతెలంగాణ-మెదక్

జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులు పారిశుద్ధ్యం, నీటి సరఫరా, ఎలక్ట్రిషన్‌కు సంబంధించిన సిబ్బందికి గత మూడు నెలల నుంచి వేతనాలు చెల్లించని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే వేతనాలను చెల్లించాలని అనేక రూపాలలో అధికారులకు, డిపిఓ, కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇవ్వడం, ధర్నాలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయిలో మంత్రిని కమిషనర్‌ను కోరడం జరిగిందన్నారు. అయినా ఈ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలను చెల్లించడంలో తీవ్ర అలసత్వం చేస్తుందన్నారు. ప్రభుత్వ అధికారులకు ఒకటో తారీఖున జీతాలు వేస్తుందని, అదే శాఖలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు గౌరవ వేతనాలు, ఫిక్స్ పారితోషికాలను ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. ఉదయం లేస్తే రాత్రి వరకు వెట్టి చాకిరి చేయించుకుంటూ గ్రామ పంచాయతీ కార్మికులకు మాత్రం వేతనాలు ఇప్పటికీ వేయడం లేదన్నారు. కొన్ని మండలాలలో 7 నెలల వరకు పెండింగ్ వేతనాలు కార్మికులకు ఇవ్వలేదన్నారు. దీంతో గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలు పూట గడవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రచారం చేయడానికి, అమలు చేయడానికి మాత్రమే కార్మికులను వాడుకుంటూ.. ప్రతి నెల సమయానికి వేతనాలు చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాలో అతిపెద్ద జాతర ఏడుపాయల జాతరకు గ్రామపంచాయతీ కార్మికులను వారం రోజులపాటు 24 గంటల పాటు చాకిరి చేయించుకునే పరిస్థితి ఉందన్నారు. పారిశుద్ధ్య పనులకు ఏడుపాయల జాతరకు కార్మికులు రాకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని ప్రభుత్వం బెదిరిస్తుందన్నారు. 24 గంటల్లో కార్మికులకు వేతనాలు పడకపోతే 8వ తేదీ నుంచి గ్రామాలలో పనిచేసే కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తారన్నారు. జాతరకు వెళ్లే కార్మికులు అక్కడ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని యూనియన్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయాన్ని జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ అమలు చేయాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆసిఫ్, గ్రామపంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల డీఎల్ ఉద్యోగాలు సాధించిన డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు





నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు పూర్వ విద్యార్థులు నర్సింలు, రంజిత్ కుమార్, నవీన్ లు ఇటీవల విడుదలైన గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శెట్టిపల్లి కలాన్ గ్రామానికి చెందిన డాక్టర్ జి నర్సింలు మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2013లో బిఎస్సి ఎంపీసీ పూర్తిచేసుకుని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్రంలో పిహెచ్ డి పూర్తిచేసుకుని డిఎల్ పోస్టుకు ఎంపికయ్యాడని తెలిపారు. పాపన్నపేట మండలం నార్సింగి గ్రామానికి రంజిత్ కుమార్ కూడా 2018లో మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఎంపీసీ పూర్తిచేసుకుని ఉస్మానియా ఆర్ట్స్ కళాశాలలో ఎంఏ చదివి గురుకులం డిగ్రీ కళాశాల తెలుగు లెక్చరర్‌గా ఎంపికయ్యాడు. ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పిహెచ్ డి చేస్తున్నట్లు తెలిపారు. పాపన్నపేట మండలం ముద్దపురం గ్రామానికి చెందిన నవీన్ మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2018లో బిఏ. పూర్తిచేసుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. చదివి గురుకుల డిగ్రీ తెలుగు లెక్చరర్‌గా ఎంపికయ్యారని తెలిపారు. కళాశాలలోనే చదివిన రాజశేఖర్ అనే మరొక విద్యార్థి గురుకుల టిజిటిగా ఎంపికైనట్లు ఫోన్ ద్వారా తెలియజేశాడు. అతనికి కూడా కళాశాల అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక సిబ్బంది ఉద్యోగాలు సాధించిన పూర్వవిద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఎందరో విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచారని కళాశాల సిబ్బంది అభినందించారు.

రూ. 19 లక్షలకు కొబ్బరికాయ వేలం





నవతెలంగాణ-కౌడిపల్లి

తునికి నల్ల పోచమ్మ ఆలయ కొబ్బరికాయ వేలం రూ.19 లక్షలకు బండ ప్రవీణ్ గౌడ్ దక్కించుకున్నారు. బుధవారం మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద కొబ్బరికాయ విక్రయానికి వేలంపాట నిర్వహించగా నలుగురు పాల్గొనగా తునికి గ్రామానికి చెందిన శ్రీకాంత్ గౌడ్ వేలంలో రూ.19 లక్షలకు దక్కించుకున్నారు. ఈ టెండరు 2025 ఫిబ్రవరి వరకు ఉంటుందని ఆలయ ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. ఆరు నెలల్లో రూ.19 లక్షలు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సాయ గౌడ్, సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్లు కొండల్ రెడ్డి, శేఖర్, అమర్ సింగ్, ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీడీవో రాజిరెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా బదిలీపై వచ్చిన ఎంపీడీవో రాజిరెడ్డిని శాలువాతో సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేసే అధికారులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ మండలాధ్యక్షుడు మారుతి, నసీరుద్దీన్, నందిగామ మాజీ సర్పంచ్ ఆకుల బాలయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రమావత్ వినోద్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పంజ బాబు, జీడి భూమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుక



నవతెలంగాణ-చేగుంట

మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రాంపూర్ గ్రామంలో బుధవారం సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఆటలు, పాటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఈ సంవత్సరం వ్యవసాయ రంగంలో రాణించిన మహిళ రైతును సన్మానించి, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో సెహగల్ ఫౌండేషన్ ప్రతినిధులు సునీల్ పియల్, మారుతి, ఎపియల్, వివిధ గ్రామాల మహిళ రైతులు పాల్గొన్నారు.

సంతోష్ రెడ్డి దశదినకర్మలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు



నవ తెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి కుమారుడు కీర్తిశేషులు సంతోష్ రెడ్డి దశదినకర్మ బుధవారం కౌడిపల్లిలో నిర్వహించారుజ నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడిల్డు దశదినకర్మలో పాల్గొని సంతోష్ రెడ్డికి ఘన నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వీరి వెంట ఉమ్మడి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ మన్సూర్, పిఎసిఎస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, మండల కో ఆప్షన్ మహమ్మద్ హైమద్, మాజీ డీడీసీ చైర్మన్ దుర్గారెడ్డి, నాయకులు నవీన్ రావు, బాబు నాయక్, రాజీ రెడ్డి, నాయి కోటి శ్యాంసుందర్రావు, కాంతారావు, నియోజకవర్గ స్థాయి రాజకీయ ప్రముఖులు, మండల సర్పంచులు బంధువులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

చేపలవేటకు వెళ్ళి వ్యక్తి మృతి



నవతెలంగాణ-వర్గల్

చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మీనాజీపేట్ గ్రామంలో జరిగింది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మీనాజీపేట్ గ్రామానికి చెందిన బర్రల కిష్టయ్య (54) వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. మంగళవారం రోజు ఉదయం కూలి పనికి వెళ్తున్నాను అని భార్యకు చెప్పి ఉదయం 9 గంటలకు ఇంట్లో నుండి బయల్దేరాడు. మధ్యాహ్న సమయంలో గ్రామ శివారులోని హంసోనికుంట లో చేపల వేటకు వెళ్ళాడు. చేపలు పట్టే సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యాడు, మంగళవారం రోజున రాత్రి వరకు చెరువులో వెతకగా ఆచూకీ దొరకలేదు. బుధవారం రోజున ఉదయం చెరువులో చూడగా నీటిపై కిష్టయ్య శవం తేలుతూ కనిపించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య మనెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు గౌరారం ఎస్సై శివ కుమార్ తెలిపారు.

ఎల్ఆర్ఎస్‌పై ఫీజును రద్దు చేయాలి

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో
- నర్సాపూర్‌లో ఎమ్మెల్యే సునీత రెడ్డి , మెదక్‌లో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి





నవ తెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్‌పై ఫీజును వెంటనే రద్దు చేయాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 6 గ్యారంటీల పథకాలలో జీరో ఎల్ఆర్ఎస్ చేస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎల్ఆర్ఎస్‌పై లేనిపోని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎల్ఆర్ఎస్‌పై ఫీజులు నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ కింద 24 లక్షల 44 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ కింద ఫీజు ప్రవేశపెడితే ప్రజలపై రూ.22 వేల కోట్ల భారం పడనుందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఎల్ఆర్ఎస్ ఫీజులు రద్దు చేయాలని లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ అశోక్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, నాయకులు సత్యం గౌడ్, కుమ్మరి నాగేష్, సూరారం నరసింహులు హుస్సేన్, కొండి కుమార్, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్

ఎలాంటి ఫీజు లేకుండా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఎల్ఆర్ఎస్‌పైన రాష్ట్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా మెదక్ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలవడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అనేక అంశాలపై అడ్డగోలుగా మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అధికారంలోకి రాగానే నాలుక మడత పెడుతుందన్నారు. ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజలు దాచుకున్న సొమ్మును కాంగ్రెస్ పార్టీ నిలువునా దోచుకునే కుట్ర పన్నుతోందని తెలిపారు. పేద ప్రజల చెమట పైసలను ప్రభుత్వం కొల్లగొడుతుందని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి రూ.20 వేల కోట్లను దోచుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి వేసిన ఎత్తుగడ అన్నారు. 2020 అక్టోబర్ 10న అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ఉచితం చేస్తామని ఉత్తమ్ కుమార్ చెప్పిన మాటలు ఉత్త మాటలని అర్థమైపోయిందన్నారు. ఎల్ఆర్ఎస్ పైన పోరాటం చేస్తామన్న కోమటిరెడ్డి మాటలు కోతలుగానే మిగిలిపోయాయని విమర్శించారు. జీరో కరెంట్ బిల్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ జీరో ఎల్ఆర్ఎస్ అనే మాటను ఎందుకు తప్పారన్నారు. డిసెంబర్ 9న రైతులకు రెండు లక్షల రుణమాఫీ అని మాట తప్పి మడుమ తిప్పారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 25.44 లక్షల మంది పైన ఈ భారం పడుతుందని, ఎల్ఆర్ఎస్ పై మాట మార్చిన కాంగ్రెస్‌ను బొందపెట్టడం ఖాయమన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు గోరి కడతామని, ప్రజల తరపున ప్రశ్నిస్తామని తెలిపారు. నమ్మి ఓటేస్తే మోసం చేశారని, ఎల్ఆర్ఎస్ పేరిట ద్రోహం చేస్తున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో ఒక మాట, ప్రభుత్వంలోకి రాగానే మరో మాట మాట్లాడటం రెండు నాలుకల కాంగ్రెస్ దిక్కుమాలిన నీతి అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు ఇస్తూ ఫోటోకు ఫోజులు దిగడం కాదని, అధికారంలోకి వస్తే కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలని కోరారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎం. లావణ్య రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, విశ్వం, సులోచన, జయరాజ్, వసంత రాజ్, సమియొద్దీన్, మెదక్, నిజాంపేట్ ఎంపీపీలు యమున జయరాం రెడ్డి సిద్ధిరాములు, మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, సుధాకర్ రెడ్డి, నాయకులు సోములు, లక్ష్మారెడ్డి, రాగి అశోక్, లింగారెడ్డి, శ్రీధర్ యాదవ్, సలాం, కృష్ణ, అంజద్, రామచంద్రారెడ్డి, జుబేర్, బట్టి ఉదయ్, సాయిలు, కిషన్, బాలరాజు, మోహన్, నియోజకవర్గంలోని మాజీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ









నవ తెలంగాణ-చిలిపిచేడ్ : మండల పరిధిలోని నవభారతి మోడల్ స్కూల్లో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా అలరించారు. డీఈవోగా సంజన, ఎంఈఓగా శృతి, ప్రధానోపా ధ్యాయులుగా అక్షయ, ఉపాధ్యాయులుగా కీర్తన, డి శృతి, నేహా తబస్సుం, పవన్, వివేక్ వర్ధమాన్, పుష్పలత మాధవి, ప్రణీత, దీపిక, సుధాకర్, నవదీప్, గౌతమ్ రోహిత్, సాయిమనిహర్ష కార్తిక్, మల్లాగౌడ్ బద్రీనాథ్ తమ విధులు నిర్వహించారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా ఉండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యాయులు మహేష్, నిరంజన్ సమ్రీన్ దేవి, రోజా, శిరీష, సరోజ, శరీఫా, భవానిలు పర్యవేక్షించారు.

నవతెలంగాణ-నిజాంపేట్

ప్రాథమిక పాఠశాల నస్కల్‌లో బుధవారం స్వయం పాలన దినోత్సవం జరిగింది. ఐదవ తరగతి విద్యార్థులు లక్ష్మీ ప్రసన్న, ప్రవీణ్ వర్మ , ముఖేష్, సిద్ధార్థ,శివ నందన్ భాను, నిహత ,అఖిల, సాదియాలతో పాటు మరో 26 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన వారు తోటి విద్యార్థులకు బోధన చేసి తమ నైపుణ్యాలను ప్రదర్శించుకున్నారు. ప్రతిభ కనబరిచిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాగరిక ఎల్లయ్య, ఉపాధ్యాయులు రజిని, సంధ్య, నర్మదా, బాలకిషన్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం కర్నాల్ పల్లి ప్రాథమిక పాఠశాల, పొలంపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పిల్లలకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టబోయిన సత్యనారాయణ, పొలంపల్లి ప్రధానోపాధ్యాయులు సిద్ధ రాములు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిద్ధార్థ , శశాంక్, భార్గవి, హర్షిణి, మనోహర్, విక్రమ్, హర్షిత, పూజ,చందన, భానుప్రియ, భాను ప్రసాద్, మనోజ్‌లు ఉపాధ్యాయులు, సిబ్బందిగా వ్యవహరించారు. టీచర్లుగా మారిన వీరందరూ పాఠాలను చక్కగా బోధించారు. అనంతరం వారి అనుభవాలను తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం కలుగుతుందని, క్రమశిక్షణ అలవడుతుందని, బాధ్యతలు తెలుసుకుంటారని, దీనివల్ల ఎంతో నేర్చుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణ ఉపాధ్యాయులు వి కవిత, జే సంపత్ కుమార్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ టి.కృష్ణ, యువ నాయకులు కుమ్మరి నర్సింలు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కాస్తులో ఉన్న రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.మల్లేశం



నవతెలంగాణ-కొల్చారం

గత కొన్నేళ్లుగా కాస్తులో ఉన్న రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం మెదక్ జిల్లా కార్యదర్శి కె.మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం కొల్చారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గఫ్ఫర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ సర్వేనెంబర్ 209లో కాస్తులో ఉన్న 110 మంది రైతులకు పట్టా పాసుబుక్కులు ఇవ్వాలని కోరామన్నారు. కొంగోడు గ్రామంలో గత 40 సంవత్సరాల ముందు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా 2012లో రెవెన్యూ భూమిని ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే చేసి రైతులకు రెవెన్యూ భూమి అని తేల్చి చెప్పడం జరిగిందన్నారు. నాటి ప్రభుత్వం రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని నిర్ణయించారు. కానీ నాటి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వలేదన్నారు. ఈ విషయమై మరోసారి వ్యవసాయ కార్మిక సంఘం ఒత్తిడి వలన అధికారులు 2023లో సర్వే చేసి రైతులకు పట్టాలు ఇస్తామని గతంలో తహశీల్దార్ హామి ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే క్రమంలో ఎన్నికల కోడ్ రావడం వలన పట్టా బుక్కులు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి కాస్తులో ఉన్న110 మంది రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు యాదగిరి, లక్ష్మయ్య, వినోద, శేఖర్ పాల్గొన్నారు.

మహిళా వికలాంగుల రక్షణ కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి


ఎన్‌పిఆర్డి జిల్లా అధ్యక్షురాలు యశోద



నవతెలంగాణ-మెదక్

మహిళా వికలాంగుల రక్షణ కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని ఎన్‌పి ఆర్డి జిల్లా అధ్యక్షురాలు కె యశోద అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో ఎన్ పిఆర్డి మహిళా విభాగం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యశోద మాట్లాడుతూ మహిళా వికలాంగుల పట్ల వివక్షత, వేధింపులు కొనసాగుతున్నాయన్నారు. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు. మహిళా వికలాంగులకు స్వయం ఉపాధి కోసం కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళా వికలాంగుల సాధికారత కోసం ఉద్యమలు చేస్తామన్నారు. మార్చి 23, 24 తేదీల్లో హైదరాబాద్‌లో జరుగనున్న మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలన్నారు.

ఎన్‌పిఆర్డి మహిళా విభాగం జిల్లా కన్వీనర్‌గా స్వరూప



ఎన్ పి ఆర్డి మహిళా విభాగం మెదక్ జిల్లా కన్వీనర్‌గా స్వరూప ఎన్నికయ్యారు. కమిటి సభ్యులుగా యశోద, దుర్గ, వెంకటమ్మ, కేశమ్మ, చంద్రమ్మ కవిత, యాదమ్మ ఎన్నికయ్యారు.

హర్యానా జాతీయ సమైక్యత శిబిరానికి శ్రీధర్ ఎంపిక



నవ తెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ జాతీయ సేవా పథకం వాలంటీర్ యస్.శ్రీధర్ హర్యానా రాష్ట్రంలో నిర్వహించనున్న నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో యస్.యస్.యస్. కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనటం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, చొరవ, సామాజిక, సమకాలీన విషయాల పట్ల అవగాహనతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ మొదలగు అంశాల ఆధారంగా శ్రీదర్‌ను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. భారత దేశంలోని పద్నాలుగు రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది పాల్గొనే ఈ శిబిరంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక కార్యక్రమ అధికారితో పాటు 10 మంది వాలంటీర్లు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొనే వాలంటీర్లు ఆయా రాష్ట్రాల ప్రత్యేకతలను తెలియజేసే పండుగలు, కళలు, సంస్కృతి, నృత్యాలు, జానపద పాటలు, శాస్త్రీయ సంగీతం, సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు మొదలగు అంశాలపై ప్రదర్శనలు చేయనున్నారు. కళాశాల నుంచి మొదటి సారిగా ఈ జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన శ్రీధర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. హుస్సైన్ అభినందిస్తూ "మెదక్ జిల్లాతో పాటు తెలంగాణ ప్రత్యేకతను చాటే కళారూపాలను ఈ శిబిరంలో ప్రదర్శించి ఈ ప్రాంత గొప్పతనాన్ని దేశ వ్యాప్తంగా తెలిసే విధంగా ప్రయత్నం చేయాలని" అన్నారు. ఈ శిబిరం హర్యానా రాష్ట్రంలో మనోహర్ మెమోరియల్ పిజీ కళాశాల, ఫతేహాబాద్‌లో ఈ నెల 12 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించ బడుతుందన్నారు. కార్యక్రమ అధికారి డా. జె.విశ్వనాథ మాట్లాడుతూ జాతీయ సమైక్యత శిబిరానికి కళాశాల విద్యార్థి ఎన్నిక కావడం సంతోషకరమని, ఇది కళాశాల ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లైన డా. కె. రాజా గౌడ్, ఏ. అన్నపూర్ణ, డా. బి. శరత్ రెడ్డి ఇతర ఉపన్యాసకులు పాల్గొని వాలంటీర్‌ను అభినందించారు.


రైతులు నూతన సాంకేతిక పద్ధతులను తెలుసుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

రైతులు నూతన సాంకేతిక పద్ధతులను తెలుసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతు నేస్తం ద్వారా రైతులకు దృశ్య శ్రవణ లో రైతులు , శాస్త్రవేత్తలు పాల్గొని వ్యవసాయ సలహాలను సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి టీ నాగేందర్ రెడ్డి , వ్యవసాయ విస్తారణ అధికారులు, జివాగ్రో ఉద్యాన నిపుణులు నరోత్తం రెడ్డి , ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు, పాములపర్తి మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి, రైతులు మల్లేశం గౌడ్ , యాదగిరి , రైతులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ లు పట్టుకొని సిద్ధిపేట రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. బుధవారం ముస్తాబాద్ నుండి సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవపూర్ వద్ద ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను టీఎస్ 23 బి-6049, టీఎస్ 23 యు-0168, టీఎస్01 యు బి-5746,మూడు ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, సిద్దిపేట రూరల్ పోలీసులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

విద్యుత్ శాఖ ఎస్ ఈ గా మోహన్ రెడ్డి



నవ తెలంగాణ - సిద్దిపేట : సిద్దిపేటవిద్యుత్ శాఖ ఎస్ఈగా మోహన్‌రెడ్డి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. డిఈగా పని చేస్తున్న మహేష్ కుమార్ గత కొంతకాలంగా ఇంచార్జ్ ఎస్ఈగా బాధ్యతలు నిర్వర్తించారు.

రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం



నవతెలంగాణ -గజ్వేల్

వ్యవసాయ శాఖ అద్వర్యంలో రాష్ట్రస్థాయిలో మొదటి దశలో నియోజకవర్గానికి, వ్యవసాయ డివిజన్ రైతు వేదికకు ఒకటి చొప్పున వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్‌ను అందించారు. దీనిని బుధవారం ప్రారంభించారు. బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం సూచించిన పలు విషయాలను అధికారులు రికార్డ్ చేసుకున్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందనరావు, వ్యవసాయ కమిషనర్ గోపి, రాష్ట్ర స్తాయి అధికారులు ఆదేశాల మేరకు స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. కాన్ఫరెన్స్లో పలు సూచనలు సలహాలు మంత్రులు చేశారు. వచ్చే వానాకాలం నుండి పంటల భీమా పథకకం అమలు చేస్తామన్నారు.. అధునిక వ్యవసాయ పద్దతులు ,పంట మార్పిడి,శాస్త్రవేత్తల సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. గజ్వేల్ వ్యవసాయ శాఖ డివిజన్ పరిదిలో, గజ్వేల్ క్లస్టర్ రైతు వేదికలో ప్రజా ప్రతినిధులు రైతులు ,డీలర్లు పాల్గొన్నారు. అధికారులు జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు,జిల్లా ఉద్యానవన అధికారిణి సునీత ,గజ్వేల్ ఎడిఎ బాబు నాయక్, ఎఓలు నాగరాజు,ప్రియదర్శిని ,హార్టికల్చర్ అధికారులు, అనిల్,సౌమ్య, ఎఈఓలు పాల్గొన్నారు.

గృహ జ్యోతి పథకం అందరికీ అమలు చేయాలి

- కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గృహజ్యోతి పథకం అందరికి అమలు అయ్యేలా చూడాలని 19వ వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు అన్నారు. 200 యూనిట్ల విద్యుత్ జీరో బిల్లును మహిళలకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం పూర్తి స్థాయిలో ప్రజలకు అందేలా చూడాలని చాలా ఇండ్లకు తిరిగి బిల్లు వస్తున్నాయని దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయారు. గృహజ్యోతి అమలు గాని పేదలు మున్సిపల్ కార్యాలయంలో తిరిగి దరఖాస్తు చేసుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. విద్యుత్ అధికారులు విద్యుత్ పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కమాన్‌ను ప్రారంభించిన నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని గణేష్‌పల్లి వద్ద అంగడికిష్టాపూర్ గ్రామంలో గల ఉమామహేశ్వర స్వామి దేవాలయ స్వాగత కమాన్‌ను కీర్తిశేషులు స్వర్గం సత్యనారాయణ కుమారుడు స్వర్గం శ్రీనివాస్ నిర్మించారు. బుధవారం మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, గణేష్ పల్లి మాజీ సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు, మాజీ అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ ,ఎంపీటీసి గోలి నరేందర్ ,ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ గుప్తతో కలసి కమాన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తీగుల్ మాజీ సర్పంచ్ కప్పర బానుప్రసాద్ రావు,మాజీ ఉపసర్పంచులు మహేష్,కొండల్ రెడ్డి, పురోహితులు వెంకట నరసింహయ్య, వేరేశం, నాయకులు మల్లేశం , స్వర్గం హరికృష్ణ,కుమ్మరి కనకయ్య,సుదర్శన్ గౌడ్,రాము గౌడ్, కిష్టయ్య, వెంకటయ్య, తదితరులున్నారు.

సిద్దిపేట సిపిని కలిసిన హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన కె శ్రీనివాస్ బుధవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ను కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అనురాధ సిఐ శ్రీనివాసు ను అభినందించారు. శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు.

సలాక్ పూర్‌లో చలివేంద్రం ప్రారంభించిన ఎంపీటీసీ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని సలాక్ పూర్ గ్రామంలో మసీదు కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేసవికాలంలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన మజీద్ కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్లు వంగ భాస్కర్ రెడ్డి, బందారం శ్రీనివాస్ గౌడ్, ముస్లిం మత పెద్దలు జబ్బర్, ఆఫీస్ బై, కరీం ,నజీమ్, అక్రమ్, గ్రామస్తులు చంద్రారెడ్డి, భాస్కర్, రాములు, ఐలయ్య ,తదితరులు పాల్గొన్నారు

మోడీని కలిసిన జిల్లెల రమేష్ గౌడ్



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

పటాన్ చెర్ లో జరిగిన విజయ సంకల్ప సభలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలవడం చాలా సంతోషంగా ఉందని సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

హుస్నాబాద్ డిపోలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో ఆటల పోటీలు నిర్వహించారు. 2023- 24 సంవత్సరానికి గాను బెస్ట్ ఈ పీ కే తెచ్చిన మహిళా కండక్టర్లను శాలువాతో సన్మానించారు . డిపో మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, సూపర్డెంట్ శ్రీధర్, ట్రాఫిక్ సూపర్వైజర్ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

పొట్లపల్లికి ప్రత్యేక బస్సులు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, పొట్లపల్లి జాతరకు హుస్నాబాద్ బస్ డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు ఆర్టీసీ డిఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 8, 9 తేదీలలో పొట్లపల్లి జాతరకు 15 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామని, పెద్దలకు 20 రూపాయలు, 10 రూపాయలు, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని భక్తులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉచిత విద్యుత్ ఎంతో ఉపయోగం

- యెంబరి మంగమ్మ



నవతెలంగాణ-మర్కుక్

ఉచిత విద్యుత్ ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందని జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని గణేష్ పల్లి గ్రామంలో లబ్దిదారులకు జీరో ఉచిత విద్యుత్ బిల్లులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ పల్లి మాజీ సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు, మాజీ అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ ,ఎంపీటీసి గోలి నరేందర్ , తీగుల్ మాజీ సర్పంచ్ కప్పర బానుప్రసాద్ రావు,మాజీ ఉపసర్పంచులు మహేష్,కొండల్ రెడ్డి, నాయకులు కుమ్మరి కనకయ్య,సుదర్శన్ గౌడ్,రాము గౌడ్,తదితరులున్నారు.

మహిళా అభ్యున్నతి కోసం మోడీ సర్కార్ కృషి

- రఘునందన్ రావు



నవతెలంగాణ-దుబ్బాక: మహిళా అభ్యున్నతి కోసం మోడీ సర్కార్ కృషి చేస్తుందని,ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఉచిత రేషన్ బియ్యం,చిరు వ్యాపారులకు ఆర్థిక రుణాలు అందిస్తున్న ఘనత మోడీ కే దక్కుతుందని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు.బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వైశ్య భవన్ లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన నారీ శక్తివందనం "మహిళా స్వయం సహాయక బృందం (ఎస్ జిహెచ్), ఎన్జీవో సంపర్క్ అభియాన్" కార్యక్రమానికి రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీ జే పీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ ఎస్ రద్దు చేయాలి





నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ కు ఎలాంటి చార్జీలు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బి ఆర్ ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ పై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి మార్చుకోవాలన్నారు.ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల కుటుంబాలకు లబ్ది జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలవడం కోసం అడ్డగోలుగా ఇచ్చిన హామీలన్నింటిని తప్పకుండా అమలు చేయాలని సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. అధికారంలో లేనప్పుడు ఒక తీరుగా అధికారంలో ఉన్నప్పుడు మరొక తీరుగా మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రుల వైఖరి పైన మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్ ,మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నకుల రజిత వెంకన్న, ఎంపీపీ మానస, నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వం మాట మార్చి ప్రజల నుండి డబ్బులు వసూలు చేయడం కోసం ఎల్ ఆర్‌ఎస్ తెర పైకి తెచ్చిందని, ఎల్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలనీ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షులు సంపత్ రెడ్డి తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ ను రద్దు చేయాలనే డిమాండ్‌తో బి ఆర్ ఎస్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు గ్రామ పంచాయతీ లేవుట్లను ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎల్ ఆర్ ఎస్ కట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ విధానంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థలాలు కొన్న ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. గ్రామాల్లో సర్పంచ్ ల పదవికాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల పాలన ఉన్నదని, వారు పాత వెంచర్ల హద్దురాళ్లను తొలగిస్తున్నారని, దీంతో స్థల యజమానులు ఆందోళనకు గురైతున్నారని వాపోయ్యారు. ప్రభుత్వం ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ ను చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిరాం, లక్ష్మణ్, తిరుమల్ రెడ్డి, మొయిజ్, తదితరులు పాల్గొన్నారు.

అంగడి వాడి కేంద్రాలలో పెట్టాల్సింది సీసీ కెమెరాలు కాదు పౌష్టికాహారం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

అంగడి వాడి కేంద్రాలలో సీసీ కెమెరాలు పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం సబబు కాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని అన్నారు. ఎంతో మంచి ఉద్దేశముతో 40 సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం 05 నుండి 5 సవంత్సరాల పిల్లలకు పౌష్టికాహారం అందించి వారిని ఆరోగ్య కారంగా ప్రాథమిక దశలో ఎదగ నివ్వాలని ఐసీడిసి కేంద్రాలను ఏర్పాటు చేసినా ఆ ఉద్దేశం నెరవేరలేదన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంగన్‌వాడి కేంద్రాలలో సీసీ కెమెరాలు పెట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం అన్యాయం అని కాముని గోపాల స్వామి అన్నారు.. బుధవారం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో సమావేశం జరగగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సవంత్సరాల తరబడి నడుస్తున్న అంగడి వాడి కేంద్రాలకు స్వంత భవనాలు లేక అద్దె ఇళ్లలో కేంద్రాలు నడుస్తున్న కానీ అద్దె బిల్లులు రాక టీచర్లు అప్పులు చేసి చెల్లించాల్సిన పరిస్థితి దాపురించిందనీ వాపోయారు...ఇప్పటికీ ప్రయాణ చార్జీలు కూడ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు.. ప్రతీ నెలలో సెక్టార్, ప్రాజెక్ట్ సమావేశాలతో పాటు ప్రభుత్వ కార్యకలాపాలకు వెళ్లటం వల్ల అదనపు ఆర్థిక బారం టీచర్ల పై పడుతుందని ఆయన తెలిపారు. పుట్టిన రోజు వేడుకలు, శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించడం టీచర్లకు భారంగా మారిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు కనకయ్య, వెంకటయ్య, అమ్ముల బాల నరసయ్య, మండల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ నిర్మల
- పలు సమస్యల పరిష్కారానికి తీర్మానం అమోదం

నవతెలంగాణ-బెజ్జంకి

వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీపీ నిర్మల సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ కార్యాలయంలో ఎంపీపీ నిర్మల అధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా అయా శాఖల అధికారులు చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఐసీడీఎస్ అధికారులు అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ..అంగన్వాడీల కేంద్రాల సందర్శనలో ప్రజాప్రతినిధులకు కనీస సమాచారమివ్వకుండా వ్యవహరించడంపై సమావేశంలో సభ్యులు అగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో,విద్యుత్,ఉపాధిహామీ,రేషన్ కార్డుల లబ్దిదారుల్లో తలెత్తున్న సమస్యలు అధికారుల దృష్టికి సభ్యులు తీసుకువెళ్లారు.గుగ్గిల్ల,పోతారం శివారుల్లో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని ఎంపీటీసీ కొమిరె మల్లేశం,రూ.5.32 కోట్ల అభివృద్ధి పనులను ప్రభుత్వం రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ రద్దు చేసిన అభివృద్ధి పనులను యథావిథిగా కొనసాగించాలని ఎంపీటీసీ మహేందర్ తీర్మానాలు ప్రవేశపెట్టగా సర్వసభ్య సమావేశంలో సభ్యులు తీర్మానాలను అమోదిస్తున్నట్టు ఎంపీపీ ప్రకటించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల్లో దరఖాస్తుల ప్రక్రియ నిరంతరంగా స్వీకరిస్తామని ఎంపీడీఓ లక్ష్మప్ప అన్నారు.జెడ్పీటీసీ కనగండ్ల కవిత,తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,అయా శాఖల అధికారులు, అయా గ్రామాల ఎంపీటీసీలు హాజరయ్యారు.

వీఓఏల చేతివాటంపై ఎంపీపీ అగ్రహం

మహిళ సంఘాలకు ప్రభుత్వం అందజేసే రుణాల అందజేతలో వీఓఏల చేతివాటం ప్రదర్శస్తున్నట్టు ఫిర్యాదులు అందుతున్నాయని ఎంపీపీ నిర్మల సంబంధిత అధికారులను ప్రశ్నించారు.అటువంటి ఫిర్యాదులు తమ దృష్టికి రాలేదని అధికారులు వివరణ ఇచ్చారు. రుణాల పంపిణీలో వీఓఏలు వ్యవహరించే తీరుపై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని ఎంపీపీ అధికారులను అదేశించారు.

ప్రజాస్వామ్య విలువలను భ్రష్టుపట్టిస్తున్నారు

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి పనుల శంకుస్థాపనలో స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారమివ్వకుండా ఏకపక్షంగా అధికారులు వ్యవహరిస్తున్నారని జెడ్పీటీసీ కడగండ్ల కవిత అసహనం వ్యక్తం చేశారు.నూతన ప్రభుత్వ పరిపాలనలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను అగౌరవపరచడం ప్రజాస్వామ్య విలువలను అధికారులు భ్రష్టుపట్టించడమేనన్నారు.ఇప్పటికైనా మండల కాంగ్రెస్ నాయకత్వం ప్రజాస్వామ్య విలువలను కాపాడేల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.



ఎమ్మెల్యే గైర్హాజర్ పై నిరాశ..

సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరవుతున్న దృష్ట్యా మండలంలో నెలకొన్న సమస్యలను విన్నవించుకోవాలని సమావేశ సభ్యులు ఆశగా ఎదురుచూశారు.సమావేశం ముగిసే చివరి వరకు ఎదురుచూసినా ఎమ్మెల్యే గైర్హాజర్ అవ్వడంతో సభ్యులు నిరాశ చెందారు.

పేదరికం జయించి.. ఉద్యోగం సాధించి





- గురుకుల ఉపాధ్యాయులుగా మండల యువకులు

నవతెలంగాణ-దౌల్తాబాద్

కాలాన్ని ఆయుధంగా మార్చుకొని లక్ష్య సాధనలో విజయ తీరాలకు చేరారు. వారి పట్టుదల ముందు పేదరికం తలవంచక తప్పలేదు. వారి ధృఢ సంకల్పం , అలుపెరుగని శ్రమ విజయం ముంగిట నిలిచేలా చేసాయి. మారుమూల ప్రాంతం నుంచి గురుకుల ఉపాధ్యాయ నియామకాల్లో ఉద్యోగం సంపాదించి తమ సత్తా చాటారు. దౌల్తాబాద్ మండలం మల్లేశం పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శౌరిపూర్ గ్రామానికి చెందిన చెన్న రాజు తెలుగు (టీజీటీ) ఉపాధ్యాయునిగా ఎంపిక అయ్యాడు. చిన్ననాటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాడు. ప్రాథమిక విద్య శౌరిపూర్‌లో పూర్తి చేయగా, తరువాత సిద్దిపేట ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి వరకు చదువుకున్నారు. ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ సిద్దిపేట లోనే పూర్తి చేసాడు. అనంతరం బి ఎడ్ నాగార్జున సాగర్ ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో, ఏం ఎ తెలుగు కాకతీయ యూనివర్సిటీ లో పూర్తి చేసాడు. గతంలో సాహిత్య రంగంలో సురువు అనే కవిత సంకలనం ప్రచురించాడు. కుటుంబ పోషణ కోసం ప్రముఖ దిన పత్రికలో జర్నలిస్ట్ గా పని చేసాడు. వివాహం అయ్యి ఇద్దరు పిల్లలు ఉన్నా లక్ష్య సాధన కోసం రెండు సంవత్సరాలనుండి కుటుంబానికి దూరంగా ఉండి ప్రభుత్వ ఉద్యోగం కోసం సన్నద్ధం అయ్యాడు. ఇటీవల వెలువడిన గురుకుల ఉపాధ్యాయ ఫలితాలలో తెలుగు ఉపాధ్యాయునిగా ఎంపిక అయ్యాడు. ఎన్నో ఇబ్బందులు అధిగమించి అనుకున్న లక్ష్యాన్ని సాధించిన చెన్న రాజుకు మండల ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు అభినందనలు తెలిపి అభినందించారు.

జేయల్ గా తిర్మలాపూర్ యువకుడు

మండల పరిధిలో తిర్మలాపూర్ గ్రామానికి చెందిన నిరుడి నరేష్ గురుకుల ఉద్యోగ నియామకాల్లో జూనియర్ లెక్చరర్ ఎంపిక అయ్యాడు. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ 10 వ తరగతి వరకు తిర్మలాపూర్ జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో, ఇంటర్ గజ్వేల్ ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేసాడు. డిగ్రీ సిద్దిపేట ప్రభుత్వ కళాశాలలో, పీజీ సైఫబాద్ సైన్స్ కళాశాలలో పూర్తి చేసాడు. ఇటీవల వెలువడిన గురుకుల నియామక ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ గా ఎంపిక అయ్యాడు. మెదక్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో అవుట్ సోర్సింగ్ బోధన ఉపాధ్యాయునిగా పని చేస్తూనే నరేష్ ఉద్యోగం సాధించడం విశేషం. కాగా నరేష్ ను గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు పలువురు అభినందించారు.

కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలి

- ఎల్‌ఆర్‌ఎస్ యజమానులకు ఉచితంగా పర్మిషన్లు ఇవ్వాలి
- తెలంగాణ ఫారెస్ట్ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని తెలంగాణ ఫారెస్ట్ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మున్సిపల్ కార్యాలయం ముందు బిఆర్‌ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు ఎల్‌ఆర్‌ఎస్ కోసం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో హల్చల్ చేస్తుందని ఆయన అన్నారు. పార్టీని అధికారంలో తీసుకురావడానికి కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకానికి తెర తీస్తుందన్నారు. గృహ జ్యోతి అమలు అస్తవ్యస్తంగా ఉందని ఆయన మండిపడ్డారు. విద్యుత్ అధికారులు మున్సిపల్ అధికారులు ఇంటింటికి తిరిగి తనిఖీ చేసిన తర్వాత కూడా 200 యూనిట్లు ఎందుకు అమలు అవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎల్‌ఆర్‌ఎస్ కోసం వేలాదిగా దరఖాస్తులు మున్సిపల్ కార్యాలయంలో ఉన్నాయని ఎన్నికల ముందు ఎల్‌ఆర్‌ఎస్ ఉచితంగానే అనుమతులు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు. ధరణిలో లోపాల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రజలు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా పని చేసి పెట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి పార్లమెంటు ఎన్నికలకు వెళ్లాలన్నారు. ఈ ధర్నాలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, మర్కుక్ ఎంపీపీ పాండుగౌడ్, సింగల్ విండో చైర్మన్ వెంకటేశం గౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిల్ సభ్యులు రజిత గౌడ్, బొగ్గుల చందు, చందనా రవీందర్, శ్యామల మల్లేశం యాదవ్, లక్ష్మీ కిషన్ రెడ్డి, భాగ్య దుర్గాప్రసాద్, కూరాకుల శ్రీనివాస్, వరలక్ష్మి కనకయ్య యాదవ్, మామిడి విద్యా రాణి శ్రీధర్, ఉప్పల మెట్టయ్య, రహీముద్దీన్, పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి, మద్దూరు శ్రీనివాస్ రెడ్డి, నవాజ్ మీరా, నూనె కుమార్ యాదవ్, నర్సింగారావు, దాతర్ పల్లి లక్ష్మణ్, నరేందర్, నిమ్మ రమేష్, శ్రీనివాస్, సాయి రెడ్డి, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.



అందరిని ఆకర్షిస్తున్న ప్రభుత్వ పాలన

- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గత మూడు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రభుత్వం అందరిని ఆకర్షిస్తోందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. బుధవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మూడు నెలల్లోనే అభివృద్ధి దిశగా ముందుకు అడుగులు వేస్తున్నదని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల కృషితో రాష్ట్రం అభివృద్ధి దిశలో ముందుకు వెళుతుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో ప్రభుత్వ కార్యక్రమాలను విస్తతం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గం తో పాటు ఇతర నియోజకవర్గాల్లో అభివద్ధి చేపట్టలేదని కేవలం మాటలకే పరిమితమైందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలవుతున్నా యని ఆయన చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు విద్యుత్ వినియోగం ప్రజల్లో మంచి స్పందన వస్తుందన్నారు. గత ప్రభుత్వం లో రాజీవ్ ఆరోగ్యశ్రీ నిర్వీర్యమైందన్నారు. వేసవి కాలంలో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తాగుకు సాగుకు నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఇబ్బందులు ఉండవని, వెంటనే సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను గతంలోని ప్రభుత్వం ఆదేశించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను కడుపులో పెట్టుకొని చూస్తుందని అదే ఆశతో పార్టీ నుండి దూరంగా ఉన్న కార్యకర్తలు నాయకులు తిరిగి కాంగ్రెస్ పార్టీ గూటికి వస్తున్నారని ఆయన చెప్పారు.

పెండింగ్ బిల్లులను, డి.ఏలను విడుదల చేయాలి

- టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను, డి.ఏ లను ప్రభుత్వం విడుదల చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పి.ఆర్.సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. టెట్ మినహాయిస్తూ పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర సీనియర్ నాయకులు జి.తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బదిలీల కొరకు ఎన్నో ఏండ్లుగా ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారని, బదిలీలు సత్వరమే చేపట్టాలని, బదిలీ అయి విడుదల కాని ఉపాధ్యాయులను పాఠశాల చివరి రోజున రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనమల్ల రాములు, జిల్లా అధ్యక్షులు సి.హెచ్ విజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.మల్లిఖార్జున్ , రాష్ట్ర కౌన్సిలర్స్ జమీర్ మోహియుద్దీన్, ఆర్ పద్మయ్య , జానకి రాములు, జె.విష్ణువర్ధన్, బి.రాజులు, జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సత్యనారాయణ, కె.రాంరెడ్డి, పి.జనార్ధన్ రెడ్డి, ఎ.నరసింహారెడ్డి, యస్ నరేందర్ జిల్లా కార్యదర్శులు పి.సత్యకృష్ణ, ఆర్ మల్లేశం, జి.శివాజీ నాయకులు జి. సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-సిద్దిపేట

బహుజన రాష్ట్ర ప్రథమ మహాసభ ఈ నెల 10న ఉదయం 11 గంటలకు సూర్యాపేటలో పాత బస్టాండ్ పక్కన గల పబ్లిక్ క్లబ్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించబోతున్నామని, బహుజనులు హాజరై విజయవంతం చేయాలని బిడిఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్ కోరారు. బహుజన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక ప్రెస్ క్లబ్ లో కరపత్రాన్ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యఅతిథిగా మంత్రి దాసరి సీతక్క, ప్రొఫెసర్ చింతకింది కాసిం, పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కన్వీనర్ కె.బహుజన, బహుజన పొలిటికల్ సెంటర్ టీఎస్ దండి వెంకట్, బి ఎఫ్ టి యు గాజుల శ్రీనివాస్, బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ ధనలక్ష్మి, బి ఎల్ టి యు సిద్ధి రాములు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎఫ్ టి యు సిద్దిపేట జిల్లా నాయకులు వలియోద్దీన్, శ్రీనివాస్, మహేందర్, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట రూరల్ ఉపాధ్యక్షులు ఎర్ర కృష్ణ, రాజయ్య, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వివోఏలకు లక్పత్ దీదీ పై శిక్షణ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల సమైక్య కార్యాలయంలో వివోఏ లకు లక్పత్ దీదీ పైన శిక్షణ ఇచ్చినట్లు ఏపీఎం బాబురావు బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు బ్యాంకు నుండి శ్రీనిధి, వివో, ద్వారా రుణాలు తీసుకున్న మహిళలందరూ ఆర్థికంగా ఎదిగేందుకు పలు రకాల ఆదాయాలను కల్పించుటకు రుణము తీసుకొని లక్పత్ దీదీ కావాలని ఆయన కోరారు. మహిళలందరూ ఆర్థిక ఎదిగేందుకు మెరుగుపరిచేలా సమావేశాలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సమైక్య అధ్యక్ష కార్యదర్శులు టి వో టి ఏ పి ఎం విజయనిర్మల, టిఎంజి సీసీలు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కొరత లేకుండా చూడాలి

- మారుమూల గ్రామాలకూ సకాలంలో అందించాలి
- ఆయా విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ -సిద్ధిపేట్ కలెక్టరేట్

ఎండాకాలంలో జిల్లాలో మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం సకాలంలో తాగునీరు అందే విధంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో డిఎల్పిఓ, ఎంపిడిఓ, ఎంపిఓ మిషన్ భగీరథ ఈఈ, డిఈ, ఎఈ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గరిమా అగ్రవాల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా తాగునీటి కొరత గల ప్రాంతాలను మరి వాటికి అధిగమించడానికి ఎలా ఎదుర్కోవాలో గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో తాగునీటి సమస్యపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా తాగునీటి కొరత ఏర్పడే ప్రాంతాలను గుర్తించి అక్కడ నీటి కొరతను ఎలా ఎదుర్కోవాలో అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఏడు నుంచి మిషన్ భగీరథపై స్పెషల్ డ్రైవ్...

మిషన్ భగీరథ పైన స్పెషల్ డ్రైవ్ ఈ నెల 7వ తేది నుండి 15వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ డ్రైవ్ లో గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ఎక్కడెక్కడ తాగునీటి కొరత ఉంది, పైప్ లైన్ లీకేజీలు, వాటర్ ట్యాంకు మరమ్మతులు, క్లోరినేషన్ ప్రక్రియతో పాటు గ్రామాల్లో, మున్సిపాలిటీలలో దూరంగా ఉన్న నివాసాలకు సైతం తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు మిషన్ భగీరథ సంబంధించి రికార్డులను మెయింటేన్ చేయాలన్నారు.. గతంలో మిషన్ భగీరథకు సంబంధించి గ్రామాల్లో గుర్తించిన పలు పనులకు అన్ని అనుమతులు ఇచ్చామని, ఈ డ్రైవ్ లో అలాంటి పనులన్నింటిని పూర్తి చేయాలని అన్నారు. ఎంపిడిఓ, ఎంపిఓ మిషన్ భగీరథ ఈఈ, డిఈ, ఎఈ అధికారులంతా సమన్వయంతో పని చేసి గ్రామాలలో తాగునీటి కొరత రాకుండా పని చేయాలన్నారు.

మరికొన్ని పనులపై సమీక్ష

పిఎం విశ్వకర్మ పథకం కి ఆన్లైన్ లో అప్లై చేసుకున్న అభ్యర్థుల వివరాలను గ్రామ పంచాయతీ స్థాయిలో వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చెయ్యాలని కలెక్టర్ తెలిపారు. ఎన్ఆర్ఈజిఎస్ పనుల్లో భాగంగా కొన్ని మండలాల్లో కూలీల కొరత ఉన్నందున జిల్లా పర్సంటేజ్ ఏ మాత్రం తగ్గకుండా కూలీల సంఖ్య ఎక్కువ సంఖ్యలో వచ్చేటట్లు చూడాలన్నారు. రానున్న వేసవిలో జిల్లాలోని నర్సరీల నిర్వహణలో చెట్లకు కావలసిన జీవామృతం, వాటర్ సప్లై ను ఎక్కడ ఎలాంటి కొరత రాకుండా చెట్లను బతికించే బాధ్యత అధికారులదేనని అన్నారు. సోషల్ ఆడిట్ బృందం గ్రామాల్లో ఎన్ఆర్ఈజిఎస్ పనులను పరిశీలించడానికి వచ్చినప్పుడు పొలాలు దున్నడం, పూడికతీత చెరువుల్లో నీరు వచ్చి చేసిన పనులు కనబడకుండా ఉంటాయని, పనులు పూర్తి కాగానే రోజు వారీగా ఫోటోలు తీసి భద్రపర్చుకోవాలి అన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాలలో గృహ జ్యోతి,





మహలక్ష్మి పథకానికి అర్హులైన అభ్యర్థులు సమస్యలు విన్నవించుకుంటే వాటిని ఎప్పటికప్పుడు ఎంట్రీ చేయాలని సూచించారు. ఎమైన టెక్నికల్ సమస్య ఎదురైనా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీలు ప్రజాపాలన సేవా కేంద్రాల గుర్చి తెలిసేలా ప్రచారం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పీడి జయదేవ్ ఆర్యా, జడ్పీసిఇఓ రమేష్, డిపిఓ దేవకీ దేవి, మిషన్ భగీరథ ఎస్ ఇ శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

శంభు దేవాలయం ట్రస్ట్ చైర్మన్ గా మంచాల శ్రీనివాస్



నవతెలంగాణ- కొండపాక

కొండపాక మండలం దుద్దెడ స్వయంభు శంభు లింగేశ్వర సేవా సమితి ట్రస్టు చైర్మన్ గా మంచాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. బుధవారం ఆలయ ప్రాంగణంలోని ట్రస్టు కార్యాలయ భవనం లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో 2024-2026 కాలానికి నూతన పాలకమండలి ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా పెద్ది నరసయ్య వ్యవహరించి ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షునిగా మంచాల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా పెద్దంకుల శ్రీనివాస్ , కోశాధికారిగా వడ్లకొండ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అనంతల నరేందర్, పబ్బోజు శ్రీనివాస్ చారి, సహాయ కార్యదర్శులుగా నర్ర దేశాయిరెడ్డి, నూనె కుమార్ యాదవ్, పెద్ది కుమారస్వామి ,సహాయ కోశాధికారిగా మంచాల చిన్న శ్రీనివాస్, సలహాదారులుగా మంచాల కష్ణమూర్తి, గోనె శ్రీనివాస్, బుర్గుల వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ కీర్తిశేషులు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామచంద్ర మూర్తి శర్మ మార్గదర్శనంలో ఆలయ అభివృద్ధికి పాటుపడతామని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధికి కకృషి చేస్తామన్నారు. వచ్చే వార్షిక బ్రహ్మోత్సవాల లోపు టేకు కర్రతో రథం నిర్మించడం కోసం తొలి తీర్మానం చేశారు. ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్, అమిరిశెట్టి వెంకటేశం, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యం

- నాబార్డ్ డీడీఎం సిసిల్ తిమోతి



నవతెలంగాణ - కొండపాక

కష్టపడి పని చేస్తే మహిళలకు ఏదైనా సాధ్యమే అని నాబార్డ్ డీడీఎం సిసిల్ తిమోతి అన్నారు . బుధవారం రోజున కుకునూరు పల్లి గ్రామంలో ఎంబ్రాయిడింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ స్త్రీలు బాగుంటే అందరూ బాగుంటారని, పరువు ప్రతిష్ట లకు ఆదర్శం మహిళలని తెలిపారు . ప్రతి ఇంట్లో ఉన్న ఆడవాళ్ళ చదువుకోవాలని సూచించారు . సక్సెస్‌కు మహిళలు మారుపేరు అని పాలించే సత్తా మహిళలకు ఉందన్నారు. నేర్చుకున్న శిక్షణతో దినదిన అభివృద్ధి చెందాలని తెలిపారు. ఇప్పుడు అందజేసే సర్టిఫికెట్‌లు జాగ్రత్తగా ఉంచుకోవాలని ,ఈ సర్టిఫికెట్ ఆధారంగా చాలా రకాల రుణ సదుపాయాలు అందుతాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ నరేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ ,ఏ పి ఎం శ్రీనివాస్ ,పంచాయతీ కార్యదర్శి తిరుపతి ,మహిళలు తదితరులు పాల్గొన్నారు

తై బజార్ వేలం ద్వారా మున్సిపాలిటీకి రూ.30.60 లక్షల ఆదాయం : కమిషనర్



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని కూరగాయల సంత (తై బజార్),పశువులు, గొర్రెల సంతలకు బుధవారం (2024-25 ఆర్థిక సంవత్సరానికి) మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అధ్యక్షతన జరిగిన వేలంపాట ద్వారా మున్సిపాలిటీకి రూ.30.60 లక్షల ఆదాయం సమకూరిందని మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ తెలిపారు. పశువులు ,గొర్రెల సంతను రూ.19.60 లక్షలకు గజ్వేల్ జంగం గణేష్, కూరగాయల సంతను రూ.11.10 లక్షలకు దుబ్బాక పట్టణానికి చెందిన ఆస రాజు దక్కించుకున్నారు. ఈ వేలంపాటలో శానిటరీ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్,కౌన్సిలర్లు ఆస యాదగిరి,దుబ్బాక బాలకృష్ణ గౌడ్,కోఆప్షన్ సభ్యుడు ఆస స్వామి,పలువురు పాల్గొన్నారు.


ప్రభుత్వ భూమి విషయంలో శాశ్వత పరిష్కారం చూపాలి



నవతెలంగాణ - కొండపాక

కొండపాక మండలం ఖమ్మంపల్లి గ్రామంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి స్వాధీన పరచుకొని పేదలకు పంపిణీ చేయడంలో శాశ్వత పరిష్కారం చూపాలని బుధవారం ఖమ్మంపల్లి గ్రామస్తులు ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని 1061 సర్వే నంబర్ లోని ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జా చేశారనే విషయాన్ని అధికారులతో పాటు ప్రజాభవన్ లో ఫిర్యాదు చేశారు. భూమిని సర్వే చేసి హద్దులు గుర్తించే వరకు ఎవరు ఆ స్థలంలోకి వెళ్ళవద్దని ఇరుగ్రూపులు వారు ఒప్పందం చేసుకున్నారు. కానీ ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో శాశ్వత పరిష్కారం తీసుకోవాలని హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూమిరెడ్డి, గ్రామ ఎంపీటీసీ యాదగిరి నాయకులు దామ శంకరయ్య తదితరులు వినతిపత్రం అందజేశారు. సర్వే అధికారులు వెంటనే సర్వే చేసి బోర్డులు పెట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

హుస్నాబాద్ నూతన సీఐ గా శ్రీనివాస్



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ లో సీఐగా బాధ్యతలు నిర్వహించిన హుస్నాబాద్ సీఐ ఎర్రల్ల కిరణ్ సిద్దిపేట కు బదిలీ పై వెళ్లగా బుధవారం హుస్నాబాద్ నూతన సిఐగా కే శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. సీఐగా బాధ్యతలు స్వీకరించిన సిఐని హుస్నాబాద్ ఎస్సై తోట మహేష్, అక్కన్నపేట ఎస్సై తాండ్ర వివేక్ కలిసి పుష్పగుచ్చం అందజేశారు .

తుక్కాపుర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-తొగుట

తుక్కాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులను దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ చేశారు. మంగళవారం రాత్రి ముదిరాజ్ లకు పెద్దమ్మ దేవాలయం వద్ద మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తుక్కాపూర్ గ్రామంలో నీటి ఎద్దడి నివారణ కోసం రూ. 32 లక్షల తో బోరు బావి, మోటార్, ట్యాంక్, పెద్దమ్మ దేవాలయం వద్ద ముది రాజ్ సంఘం సంఘానికి రూ. 10 లక్షలు వ్యయంతో నిర్మాణం చేసేందుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తొగుట ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, తుక్కాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు విజయ్ రెడ్డి (అమర్) భూపా ల్ రెడ్డి, తుక్కాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షు డు బర్రింకల స్వామి, మాజీ సర్పంచులు కొండల్ రెడ్డి, కొంగరి నర్సింలు, భాస్కర్ రెడ్డి, నరసవ్వ, మల్లారెడ్డి, మహిపాల్ రెడ్డి, ఉప్పలయ్య, కృష్ణ, కిష్టయ్య ,హర్షద్, జహంగీర్, నరేష్, భూపతి, మహేందర్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం













నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని ప్రాథమిక పాఠశాల చేబర్తిలో విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా డిఈవోగా ఎల్. శ్రావణ్ ,ఎంఈవోగా మైథిలి ప్రధానోపాధ్యాయులుగా అక్షిత , ఉపాధ్యాయులుగా సృచిత ,కావ్య ,హేమ, వైష్ణవి, రోజీ ప్రణీత ,టి అక్షర ,అక్షిత ,అఖిల్, కరుణాకర్, రాకేష్ ,రాజేష్ ,ప్రణయ్ కుమార్ ,రాము ,కర్ణాకర్ ,మనోజ్ కుమార్ వ్యవహరించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. నర్సింలు, ఉపాధ్యాయులు జ్యోతి, నాగలక్ష్మి, సుధీష్ణ , స్వాతి ,జ్యోతి,తదితరులున్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మదనాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు పుస్తకాలతో కుస్తీ పడుతూ విద్యను అభ్యసించేవాళ్లు, స్వయంగా బోధించడం ఎలా అని నేర్చుకున్నారు. వారికి ఇది మంచి అనుభూతిని ఇచ్చింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జిల్లా విద్యాధికారిగా విద్యార్థి ఈశ్వర్, మండల విద్యాధికారిగా విద్యార్థి ప్రదీప్తి, ఎంఎన్ఓ గా విద్యార్థి శశాంత్, ప్రధానోపాధ్యాయులుగా విద్యార్థి సృజన, పీఈటీగా విద్యార్థి రామకృష్ణ, ఉపాధ్యాయులుగా విద్యార్థులు అంజద్, మమత, రీక్షిత,లాస్య దీప్తి విధులు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మదనాల శ్రీనివాస్ బహుమతులలో ప్రధానం చేశారు. న్యాయ నిర్ణేతలుగా ప్రేమలత వెంకటమ్మ భాగ్యమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 5వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా యస్.వి ఘ్నేశ్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా ప్రతిభా కుమారి,మండల విద్యాధికారిగా పి.శివ,జిల్లా విద్యాధికారిగా శాధాబ్,పి.ఇ.టి లుగా ధనుష్, శశితేజ్,అటెండర్ లుగా రాధిక, అర్హాన్లు విధులు నిర్వహించారు. తదనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో మొదటి బహుమతి వైశాలి,రెండవ బహుమతి వినూష,మూడవ బహుమతి మోక్షిత్,ఉర్దూ మీడియం లో మొదటి బహుమతి అలీజాకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. విద్యార్థులు మాట్లాడుతూ భవిష్యత్తు లో దేశ ప్రజలకు సేవలు అందజేసే మిలటరీ, పోలీసు, టీచర్, డాక్టర్లు ఉద్యోగాలు సాధిస్తామని విద్యార్థులు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేందర్,ఉపాధ్యాయులు కనీజ్ఫాతిమా,జ్యోతి, వాణి, శోభారాణి, విజయ,సుధాకర్, మంజుల, ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం కొండం రాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పాఠశాలలో పై తరగతి చదువుతున్న విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలిగా కె. సృజన శ్రీ, మండల విద్యాధికారిగా బి. శ్యామల, ఉపాధ్యాయులుగా ఎం. శ్రీవర్షిత, బి. వర్షిని, జి. పవిత్ర, ఏ. ప్రవళిక, ఎం. కావ్య శ్రీ, ఎం. ఛార్మిక, కె. చైత్ర, జి. అజయ్, హర్షవర్ధన్ విధులు చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు స్వప్న, పి. రజనీత, కె.రజిత, డి. నరసయ్య పర్యవేక్షించి అభినందనలు తెలిపారు.

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి వారి గురువులను అనుకరిస్తూ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.అనంతరం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కడవేరుగు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బల్ల శ్రీనివాస్ విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు. భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. విజేతలుగా నిలిచిన సిహెచ్. రక్షిత, ఎం.పవిత్ర,డి.లిఖిత, ఎల్.ప్రణవి తేజస్వి లకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.మల్లేశం, బి.అజయ్ కుమార్, పి.మల్లికార్జున్, సీఆర్పీ ఎం.రవీందర్, అంగన్వాడీ టీచర్లు కె.అండాలు, జి.ఉపేంద్ర,విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- రాయపోల్

పాఠశాల స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలో మిగతా విద్యార్థులకు విద్యాబోధన చేశారని తిమ్మక్ పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమన్ దాస్ అన్నారు. బుధవారం రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హనుమాన్ దాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి విద్యార్థులకు స్వయంగా ఉపాధ్యాయుల విధుల పట్ల పాఠశాల విధులు, సమాజం తీరు పై అవగాహన కలిగే విధంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగానే విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి మిగతా తరగతి విద్యార్థులకు ఒకరోజు విద్యాబోధన చేయడం జరిగిందన్నారు. ఐదవ తరగతి విద్యార్థులు డీఈవో రాహుల్, ఎంఈఓ శిరీష , ప్రధానోపాధ్యాయురాలు వైష్ణవి ఈ పాత్రలు వహించారు. మిగతా విద్యార్థులు సబ్జెక్టుల వారీగా పాఠ్యాంశాలు బోధించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రేణుమానస, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిస్థితి విషమించి మాజీ ఆర్ఎస్ఎస్ సభ్యుడు మృతి



నవతెలంగాణ-బెజ్జంకి

చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం అయిల పాపయ్య (65) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బోదకాలు వ్యాధి నొప్పి భరించలేక మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన స్థానికులు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడు. మృతుని భార్య తార ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.



నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు అయిల పాపయ్య బుధవారం మృతి చెందాడు.పాపయ్య మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు రసమయి సంతాపం తెలిపారు.

అధైర్యపడొద్దు..అందరికీ అండగా ఉంటా

- ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి
- నియంతృత్వ పాలనను సాగనంపిన ప్రజల సేవే పార్టీ లక్ష్యం
- ఎంపీ బండి, బీజేపీ ప్రభుత్వంపై మండిపాటు
- ఎంపీ ఎన్నికల అనంతరం కరీంనగర్‌లోకి బెజ్జంకి



నవతెలంగాణ-బెజ్జంకి

మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరిని మరువకుండా అందరికి అందుబాటులో ఉంటూ పని చేస్తానని.. పాతవారు.. కొత్తవారనే మనస్పర్థలకు తావులేకుండా ఎవరూ అధైర్యపడొద్దని అందరికి అండగా ఉంటానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని సత్యార్జునా గార్డెన్ యందు మడలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావ అనంతరం పదేండ్లు నియంత, ఫ్యూడల్ సాగిన పరిపాలనలో ప్రజలు,కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని..ప్రజలిచ్చిన అవకాశాన్ని వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. అందరూ బేషజాలు వీడి మండలాభివృద్ధిలో బాగస్వాములవ్వాలని సూచించారు. కష్టపడిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని.. రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాల అధ్యక్షులను ఎమ్మెల్యే శాలువా కప్పి ఆహ్వానించారు. నాయకులు దామోదర్,పులి క్రిష్ణ,శ్రవణ్, శ్రీనివాస్ రెడ్డి,రొడ్డ మల్లేశం, కనగండ్ల జ్యోతి,ప్రవీన్,లింగాల శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి,రావుల నర్సయ్య,మానాల రవి,డీవీ రావు,నాగారాజు,చెప్యాల శ్రీనివాస్, జెల్లా ప్రభాకర్,అయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు హజరయ్యారు.

అల్లర్లు సృష్టించి ఓట్లు దండుకోవడమే బీజేపీ లక్ష్యం

దేశభక్తి,రాముని పేరునా ప్రజలను మోసం చేస్తోందని..మతం ముసుగులో అల్లర్లు సృష్టించి ఓట్లు దండుకోవడమే బీజేపీ లక్ష్యమని ఎమ్మెల్యే కవ్వంపల్లి అగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ ప్రభుత్వం నీరుపేదలను దోచి సంపన్నులకు ప్రజాధనాన్ని, ప్రభుత్వ రంగ అస్తులను కట్టబెట్టిందని ఆరోపించారు.కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులేమిటో చూపించి ఈ ఎంపీ ఎన్నికల్లో ప్రజలను ఓట్లడగాలన్నారు.

కరీంనగర్ లోకి బెజ్జంకి..

మండల నాయకుడు ఐలేని శ్రీనివాస్ రెడ్డి బెజ్జంకి మండలాన్ని తిరిగి కలుపాలని కోరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పునర్విభజన చేపడుతారని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీ నియోజకవర్గ పరిధిలో జిల్లాల పునర్విభజన జరుగుతుందని. .ఎంపీ ఎన్నికల అనంతరం కరీంనగర్ జిల్లాలో బెజ్జంకి మండలం తిరిగి కలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

గజ్వేల్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీ

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

గతంలో మంజూరి చేసిన రోడ్లను క్యాన్సిల్ చేసిన రేవంత్ సర్కారుకు గజ్వేల్ ప్రజలు బుద్ధి చెపుతారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో గతంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మంజూరు చేసిన రోడ్లు భవనాల శాఖకు చెందిన రోడ్లను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్న రేవంత్ సర్కారుకు గజ్వేల్ ప్రజలు రాబోయే రోజుల్లో సరైన రీతిలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.. గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఏమాత్రం ఈ ప్రాంత అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉన్న వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఒత్తిడి తీసుకువచ్చి గతంలో ఇచ్చిన అన్ని అభివృద్ధి పనులు కొనసాగే విధంగా చూడాలని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత వేలాది కోట్ల రూపాయలు కొడంగల్ నియోజకవర్గానికి కేటాయించుకున్నపుడు గజ్వేల్ నియోజకవర్గంలో గతంలోనే మంజూరైన పనులను అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో గజ్వేల్ నియోజకవర్గంలో 9.8కోట్ల రూపాయలతో మంజూరైన అహ్మదిపూర్ నుండి కొల్గురు రోడ్డు, 3కోట్ల రూపాయలతో మంజూరైన మీనజీపేట నుండి బస్వాపూర్ రోడ్డును రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. 30 కోట్ల రూపాయలతో మంజూరైన రాజీవ్ రహదారి నుండి ముత్రాజపల్లి మీదుగా గజ్వేల్ రోడ్డును కూడా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. 23 కోట్ల రూపాయలతో మంజూరైన మర్కుక్ నుండి నారాయణపూర్ రోడ్లను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుందని ఇది వారి అభివృద్ధి తిరోగమనానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి కక్ష సాధింపు చర్యలు మానుకొని వెంటనే తిరిగి ఈ రోడ్లు మంజూరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని లేని పక్షంలో తప్పకుండా ప్రజలందరినీ ఏకం చేసి రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై తిరుగుబాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం, మంత్రులు



నవతెలంగాణ-చేర్యాల: చేర్యాల పట్టణ కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను ఎంత కష్టమైనా అమలు చేస్తామని, రైతు భరోసా, ఫసల్ బీమా యోజన అమలు చేస్తామని తెలిపారు. శాస్త్రీయ పద్ధతిలో రైతులు వ్యవసాయం చేయాలని, పామాయిల్ పంటలను రైతులు ఎక్కువగా పండించాలని, అవసరమైన పనిముట్లను సబ్సిడీ ద్వారా అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకునూరుఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి మండలాల వ్యవసాయ శాఖ అధికారులు ఎండీ.అఫ్రోజ్,రామకృష్ణ, నరేష్,వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన బీఎస్ఆర్

నవతెలంగాణ-బెజ్జంకి: మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఉట్కూరి శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు బోయినిపల్లి శ్రీనివాస రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ను శాలువా కప్పి సన్మానించారు.



ప్రజలకు అందుబాటులో ఉంటా

కేసీఆర్ ఓఎస్డి గా ముత్యం రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

ఇకనుండి గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ఓఎస్డి ముత్యం రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఓ ఎస్ డి గా ఆయన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు సమస్యలు ఏమైనా ఉంటే గజ్వేల్ లో ఉన్న క్యాంపు కార్యాలయంలో తాను అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకుపోతానని ఆయన చెప్పారు. ముత్యంరెడ్డిని తెలంగాణ ఫారెస్ట్ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి , మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, పలువురు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

కరీంనగర్‌లో జరిగే కెసిఆర్ భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని బి అర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ గార్డెన్ లో జరిగే పార్లమెంట్ ఎన్నికల శంఖారావ సభ కు హుస్నాబాద్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో తరలించాలని సూచించారు.

చంద్రయ్య మరణం తీరనిలోటు



నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్

హమాలి కార్మిక సంఘం నాయకుడు బొల్లి చంద్రయ్య మరణం కార్మిక లోకానికి తీరనిలోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని 6 వార్డులోని చేనేత కాలనీలో నివాసం ఉంటున్న బొల్లి చంద్రయ్య మృతి చెందడంతో బుధవారం హమాలి కార్మికులతో కలిసి బొల్లి చంద్రయ్య భౌతికకాయాన్ని సందర్శించి పులమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చామంతుల మల్లయ్య, అవుల చంద్రయ్య, దొంతరబొయిన రాజయ్య, దొంతరబొయిన కనకయ్య ,పుసాల, అనిత, సునిత, సూజాత, పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గోనెపల్లి యాదగిరి గౌడ్ భార్య కనకవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని బుధవారం బీఆర్ఎస్ మండల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ పరంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు వారి కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం కింద ఐదు వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, రైతు బంధు సమితి మాజీ మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్, సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లి వాగులో అక్రమ ఇసుక రవాణ

పర్మిషన్ ఉందంటూ వేలాది ట్రిప్పుల తరలింపు
ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు ,పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి వాగులో అక్రమ ఇసుక రవాణ తరలింపులో అడ్డూ అదుపు లేకుండా పోయింది. సామాన్య మానవులు ఇంటికోసం ఇసుక కావాలని కోరితే పర్మిషన్ లేదంటున్న అధికారులు తోటపల్లి వాగు నుండి వేలాది ఇసుక ట్రిప్పుల తరలింపుకు అనుమతులు ఎక్కడివని పలువురు ప్రశ్నిస్తున్నారు.. తోటపల్లి వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా తరలించొద్దని గ్రామంలో ఇసుక ట్రాక్టర్లను బుధవారం గ్రామస్తులు అడ్డుకొని అధికారులకు సమాచారం ఇచ్చినా రావడంలేదని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . వాగు నుండి ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతులు ఉంటే ఎన్ని ట్రిప్పులు తీసుకెళ్లాలి ఏ టైంలో తీసుకెళ్లాలనే నిబంధనలు ఉంటాయి కానీ తోటపల్లి వాగు నుండి ఇసుక తరలిస్తున్న ఇసుక అక్రమ రవాణా దారులకు ఆ నిబంధనలేమి లేకపోవడం పై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. రోజుల తరబడి రాత్రీ పగలు తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా





జోరుగా సాగుతుంది.తోటపల్లి వాగు నుండి ఇసుక తరలింపు పై ఉన్నత అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

స్థానికులకే వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీ వ.ులుగు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా

నవతెలంగాణ-ములుగు

మండలంలోని వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ములుగు మండల నాయకులకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా కోరారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల మార్కెట్ కమిటీల రిజర్వేషన్లను ప్రకటించింది మండల పరిధిలోని వంటిమామిడి మార్కెట్ కమిటీ ఎస్సీ మహిళ రిజర్వేషన్ అయింది.. బుధవారం ములుగు మండల అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా ఉపాధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి అన్న సాగర్ మహిపాల్ రెడ్డి



నరసాపూర్ సర్పంచ్ మల్లేష్ యాదవ్ కిసాన్ సెల్ అధ్యక్షుడు సింగం రాజు బీసీ సెల్ అధ్యక్షుడు సిలేంద్రి మల్లేష్ యాదవ్ మైనారిటీ ఎండి కాజా నయుద్దీన్ ఎస్సీ సెల్ నేలపల్లి బాబు ఆధ్వర్యంలో మండల పరిధిలోని 35 బూతుల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ములుగు మండల ప్రజలకే మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఆశించిన వారిలో నల్ల రాణి క్షీరసాగర్, తుడుం స్వరూప అచ్చయిపల్లి, న్యాలపల్లి స్వరూప కొట్టాల్, ఎడ్ల మత్తడమ్మా మామిడాల, దండు చంద్రకళ అడవి మజీద్ ,బొల్లిపల్లి లక్ష్మి నర్సాపూర్ ఉన్నారు.. జిల్లా మంత్రి కొండా సురేఖకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సీఎంఓ కార్యాలయానికి వెళ్లి తీర్మాన పత్రాన్ని అందజేస్తామని శ్రీనివాస్ గుప్తా తెలిపారు. లేనిపక్షంలో పోరాటాలు చేసి సాధించుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా స్థానికులకే మార్కెట్ కమిటీ పదవి దక్కేల చూస్తామని తెలిపారు.

నర్సరీ ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-మద్దూరు



చేర్యాల మండలంలోని కమలాయపల్లి ,అర్జున పట్ల, గ్రామాలలో నర్సరీ ఉపాధి హామీ చట్టం పనులను మద్దూరు ఎంపీడీవో రామ్ మోహన్, బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉపాధి హామీ పని కూలీలు రోజుకు 272 వచ్చే విధంగా పనిచేయాలని ఆయన కోరారు. వేసవి కాలం వస్తున్న సందర్భంగా కూలీలు ఉదయం పనికి వెళ్లి తొందరగా పనులు ముగించుకొని ఇంటికి వెళ్లాలని ఆయన సూచించారు. హరితహారం నాటికి మొక్కలు సిద్ధంగా ఉండాలని వెంటనే షెడ్ నెట్ వేయించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖజా మొయినుద్దీన్. పంచాయతీ కార్యదర్శి. ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నేతల ధర్నా

నవ తెలంగాణ -దుబ్బాక



ప్రజలపై భారం మోపుతూ కాంగ్రెస్ సర్కారు చేపట్టిన ఎల్ఆర్ఎస్ ఫీజుల వసూలును వ్యతిరేకిస్తూ మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం దుబ్బాక పురపాలిక కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నేతలు ధర్నా చేపట్టారు.ఎల్ ఆర్ ఎస్ ఫీజుల వసూలును వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ,జీరో బస్సు టికెట్,జీరో కరెంటు బిల్లుల వలే జీరో ఎల్ ఆర్ ఎస్ ద్వారా రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసనలో మున్సిపల్ కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్,నాయకులు పాల్గొన్నారు.

ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ అనుమతులను రద్దు చేయాలి

నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా గుగ్గిల్ల గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ అనుమతులను ప్రభుత్వం బేషరతుగా రద్దు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్ బుధవారం డిమాండ్ చేశారు.ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా పరిశ్రమ నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వం వ్యవహరిస్తే సీపీఐ పార్టీ అధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు ఉదతం చేస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట రెడ్డి హెచ్చరించారు.

మేరు సంఘం అధ్యక్షుడు గా రాజయ్య

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం మేరు సంఘం అధ్యక్షుడిగా అన్న రాజయ్యను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కీర్తి ఆంజనేయులు, కోశాధికారులుగా కీర్తి ప్రవీణ్ కుమార్, గూడూరు యాదగిరి, కార్యవర్గ సభ్యులుగా కీర్తి రాజు, కీర్తి పోచయ్య, కీర్తి నాగరాజు, కాటారం జగన్, కీర్తి బాలరాజు, కాటారం శివ, కీర్తి శ్రీధర్ లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అన్న రాజయ్య మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

వేములవాడకు ప్రత్యేక బస్సులు

నవ తెలంగాణ - సిద్దిపేట

మహాశివరాత్రి సందర్భంగా వేములవాడకు ప్రత్యేక బస్సులు నడపటానికి ఏర్పాట్లు చేసినట్లు డిపో మేనేజరు సుఖేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట డిపోనుండి ప్రతిరోజు నడిచే 9 బస్సులతో 36 ట్రిప్పులతో పాటు, అదనంగా 6 బస్సులతో 24 ట్రిప్పులు నడపటానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. 8 నుండి 10వ తేదీ వరకు ఉదయం 5 గంటల నుండి సిద్దిపేట మోడ్రన్ బస్టాండ్ నుండి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు నడపబడునని తెలిపారు. వేములవాడ నుండి సిద్దిపేటకు కూడా ఇదే సమయం ప్రకారము బస్సులు నడపబడునని అన్నారు. ఈ బస్సులలో కూడా మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుతుందని, భక్తులందరూ ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించి, రాజరాజేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

విదేశాలలో విద్యను అభ్యసించడానికి దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ నుండి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. 2024-25 విద్యా సంవత్సరమునకు గాను "అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి స్కీం" ద్వారా విదేశాలలోని గుర్తింపు పొందిన కళాశాలలో విద్యను అభ్యసించడానికి దరఖాస్తులను ఆహ్వానించినట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కవిత తెలిపారు. అర్హులైన ఎస్.సి విద్యార్థులు ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆదర్శ పాఠశాలలో 6,7 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి ఆహ్వానం

నవ తెలంగాణ - సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం బుధవారం విద్యాశాఖ 2024-2025 విద్యా సంవత్సరమునకు గాను జిల్లాలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ చేసేందుకు ఆన్లైన్‌లో దరఖాస్తులకు ఆహ్వానించారు. ఈ నెల 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని జిల్లా విద్యాశాఖాధికారి ఇ. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్ : మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్ద బోయిన సుగుణమ్మ (48) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. బుధవారం బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాద్యక్షులు , జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు ,ఆయన వెంట జుట్టు సుధాకర్, చెక్కల నర్సింలు, కొట్టాల మహేష్, తదితరులున్నారు.

ఆఫీస్ సమయంలో దరఖాస్తు ఇవ్వాలి

నవ తెలంగాణ - సిద్దిపేట : పట్టణ ప్రజలు ప్రజాపాలనలో భాగంగా గృహ జ్యోతి, మహాలక్ష్మి సంబంధించిన దరఖాస్తులను మున్సిపల్ ఆఫీసులో సిటిజన్ సేవా కేంద్రంలో ఆఫీస్ సమయం లో ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి సూచించారు. బుధవారం ఆమె మాట్లాడుతూ రోజు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే తీసుకోబడునని, అలాగే ఆఫీసు సెలవు దినములలో ప్రజాపాలనకు సంబంధించిన ఎలాంటి సేవలు అందుబాటులో ఉండవని తెలిపారు.

కేజీబీవీలో పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

నవ తెలంగాణ-రాయపోల్ : రాయపోల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం పాఠశాలలో మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటికి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుగంధ లత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం పాఠశాలలో డే వాచ్ ఉమెన్(01)మరియు అసిస్టెంట్ కుక్(02) మొత్తం మూడు(03) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 11వ తేదీ కేజీబీవీ పాఠశాల రాయపోల్ లో దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.